

సంపుటం ౭. ప్రమాది, ఆషాఢము : జూలై, 1939. సంచిక : ౧౨.

సంపాదకీయ సమాలోచన

౧. ఆంధ్రులకు ప్రత్యేకంగా ఏపెక్స్ బ్యాంకు :—

కో ఆపరేషన్ ఎంక్వయిరీ కమిటీవారు ఆంధ్రులకు ప్రత్యేకము రాష్ట్రీయసహకార కేంద్రబ్యాంకు ఏర్పరచడానికి అంగీకరించినందుకు చాలా ఆనందమవుతూవుంది. కమిటీలోని అరవసభ్యులు ఈవిధానానికి అడ్డుతగలకపోలేదు. కమిటీ అధ్యక్షుడు సర్ టి. విజయరాఘవాచారికూడా ఈసందర్భంలో ఆంధ్రులంటే తనకుగల అక్కసును వెల్లడించాడు, రాయలసీమఅంటే ఎక్కడలేని అభిమానాన్ని పూనుకుని మాట్లాడాడు. అయినా ఆంధ్రులకోర్కెను మన్నింపక తప్పిందికాదు. విశేషమేమిటంటే ఆంధ్రరాష్ట్రీయ సహకార కేంద్ర బ్యాంకునకుకూడా మదరాసే కార్యస్థానంకావడం. మదరాసులో ఆంధ్రులు తమ ప్రత్యేకత నిలుపుకోడానికి చేసిన ప్రయత్నాల్లో ఏర్పడబోయే కేంద్రబ్యాంకునకు ఆనగరాన్ని కార్యస్థానంగాచేయడం ఒకటి.

౧. శ్రీ పట్టాభిసీతారామయ్య వింత సమర్థన :—

కాంగ్రెస్ వ్యక్తులు ప్రభుత్వంవారి విందులకు వెళ్ళకూడదని కాంగ్రెస్ ఆంక్ష. కాని గతవత్సరం మదరాసు మంత్రిమాణిక్యుడు సెయింట్ యాంద్రూసు డిన్నరుకు కాలిడోనియన్ సొసైటివారి ఆహ్వానంమీద వెళ్ళివున్నాడు. ఆ ఆంక్షదృష్టిలో రాజాజీ ఇట్లా ఈ విందుకువెళ్ళడం ఏమిన్యాయమని ఇటీవల ఒక బహిరంగసభలో సభికుడు ఒకడు పట్టాభిని ప్రశ్నించాడు. దానిమీద పట్టాభి తన ప్రతిభాప్రాగల్భ్యాన్ని అంతా ఉపయోగించి సెయింట్ యాంద్రూస్ అఫీషియల్ కాదు కాబట్టి రాజాజీ ఆవిందుకు వెళ్ళడంలో తప్పేమీ లేదన్నాడు. విషయం ఏవిధంగాను సమర్థనీయమైందికాదు కాబట్టి పట్టాభి ఇట్టి విడ్డూరపు, విపరీతపు సమర్థన అవలంబింపవలసివచ్చింది.

౧. ఆంధ్రదేశంలో పదివేలమంది శాంతిసైనికులు :—

ఆంధ్రరాష్ట్రీయకాంగ్రెస్ సంఘంవారి యాజమాన్యాన్ని నెలకొల్పబడిన సబ్ కమిటీవారు పదివేలమంది వాలంటీరులనుచేర్చి వారికి తరిబీయతు ఇచ్చి శాంతిసైనికులను తయారుచేయడానికి ప్రణాళికను ఒక దానిని తయారుచేశారు. ఈ సైనికులకు నలభై ఐదు దినాల తరిబీయతో గుంటూరు జిల్లాలోని అమరా-

తిలో ఉయడానికి నిర్ణయమైంది. ఈసందర్భంలో కార్యకలాపము సెప్టెంబరు 1-వ తేదీనుండి ప్రారంభమగును. శిక్షణము పూర్తిఅయి ఈశాంతి సైనికుల సేవాసౌభాగ్యం ఆంధ్రదేశానికి సమకూడిననాడు ఆంధ్రులకు ఒక క్రొత్తబలము చేకూరగలదు. దివంగతుడైన ఆంధ్రపుత్రుడు శ్రీదుగ్గిరాల గోపాలకృష్ణయ్య రామదండు నిర్మాణలాభాల్ని బాగ ఎరిగివున్న ఆంధ్రులకు ఈశాంతిసైనికదళముయొక్క ఉపయోగం ప్రత్యేకం వివరింపవలసివుండదు.

§. ఆంధ్రపార్లమెంటువారి సత్యాగ్రహ సమారంభము:—

బెజవాడలోని ఆంధ్ర పార్లమెంటువారు బెజవాడలో పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటుమీద సత్యాగ్రహము ఆరంభింపనున్నారని వింటున్నాము. బెజవాడ పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటువారు తెలుగు గుమాస్తాలకు తెలుపరాని అన్యాయాన్ని చేశారు. ఆ అన్యాయం సత్యాగ్రహంచేసి తొలగించుకోదగినంత ఘోరమైనదే. కాని ఒకసంగతి. ఆంధ్రులు కేవలం ఉద్రేకపరులనీ, వారిపొంగు తాటాకుమంటనీ, వారి ఉత్సాహం సోడాకాయబుస్సువంటిదని ఇదివరకే అప్రతిష్ట ఏర్పడివుంది. ఈసత్యాగ్రహవిషయంలో నడుమలో చతికిలబడకుండేటట్లున్నూ, పూర్వపు అప్రతిష్టకు మరింత గ్రంధాన్ని చేర్చకుండేటట్లున్నూ మనం జాగ్రత్తపడాలి. జయంకలిగే విషయంలో ఆవగింజంత సందేహమున్నా ఈ సత్యాగ్రహసమారంభాన్ని ప్రస్తుతం కొంతకాలం ఆపివుంచడం మంచిది.

§. ఈవిషయంలో సర్కారు, రాయలసీమ ఆంధ్రులు ఏకాభిప్రాయులు:—

మదరాసు మంత్రివర్గంలో పబ్లిక్‌వర్క్సుమంత్రి తాను ఆంధ్రుడనని చెప్పుకుంటాడు. ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పడాలనే సర్కారు ఆంధ్రులున్నూ, ఆంధ్రరాష్ట్రం ప్రస్తుతం వద్దనే రాయలసీమ ఆంధ్రులున్నూ ఆంధ్రుడనని చెప్పుకునే ఆమంత్రిపట్ల ప్రాతికూల్యంవహించడం విచిత్రవిషయం. బెజవాడలో ఆంధ్రపార్లమెంటువారు పబ్లిక్‌వర్క్సు శాఖమీద సత్యాగ్రహం తలపెట్టారు. రాయలసీమలో ఆంధ్రులు తుంగభద్ర ప్రాజెక్టు పబ్లిక్‌వర్క్సు మంత్రిమూలంగా ఆలస్యమవుతూవుందని, కాబట్టి ప్రస్తుతం స్థానికశాఖామాత్యుడుగావున్న శ్రీగోపాలరెడ్డి పబ్లిక్‌వర్క్సుశాఖను తన పోర్టుఫోలియోలోకి తీసుకోవడం వాంఛనీయమనీ తీర్మానించారు. దీనివల్ల తేలే పర్యవసానం ఏమిటి? పబ్లిక్‌వర్క్సుశాఖ సర్కారు ఆంధ్రుల్ని, రాయలసీమ ఆంధ్రుల్నికూడా సంతృప్తి పరచలేకపోతూవుందనికదా! ఆంధ్రుడని చెప్పుకునే పబ్లిక్‌వర్క్సుశాఖామాత్యునకు ఇది కీర్తితెచ్చే విషయమేనా?

§. మధుర దేవాలయంలో పరిజనుల ప్రవేశం:—

జూన్‌మాసంలో మధురలో దేవాలయప్రవేశసమావేశంకూడింది. ఆల్ ఇండియా హరిజనసేవకసంఘపు ఉపాధ్యక్షురాలు రామేశ్వరి నెహ్రూ అధ్యక్షతవహించింది. గాంధిమహాత్ముడు ఆశీర్వాదాన్ని పంపాడు. రాజాజీ ఈవిషయంలో శాసనం అవసరమైతే ఎనిమిదిరోజుల్లో అట్టిశాసనాన్ని చేస్తానన్నాడు. అట్టి మధురలో మరి నెలరోజులకు జూలైమాసంలో పరిజనులు ప్రసిద్ధమైన మీనాక్షీదేవాలయంలో ప్రవేశించి ప్రార్థనలు సలపారు. ఒకనాడు ఐదుగురు పరిజనులు మధుర మీనాక్షీదేవాలయంలో ప్రవేశించి చేతులుకట్టుకుని కంఠమెత్తి ప్రార్థనలుచేశారు. నిరంతరం ప్రార్థనలకు నోచిపుట్టిన ఆదేవాలయంలో నయితము ఆప్రార్థన అపూర్వమైనది. మధుర ఆదర్శం ఇతర ఊళ్ళనుకూడా కదలించింది. దక్షిణభారతదేశంలోని సుప్రసిద్ధదేవాలయాలు ఒకొక్కటే హరిజనప్రవేశంతో క్రొత్త పవిత్రతను కూర్చుకొనుచున్నాయి.

౯. మదరాసు త్రిశతాబ్ది ఉత్సవ సందర్భం :—

మదరాసు త్రిశతాబ్ది ఉత్సవము దాస్యచిహ్నమని కాంగ్రెస్ పెద్దలు మందలించగా ఆ ఉద్యమ క ర్తడు వార్కీ చల్లగా తప్పుకుని చాటునవుండి భాగవతం నడిపిస్తున్నాడు. ఆ ఉత్సవసంఘంవారు ఆగష్టు 4–వ తేదీని మద్రాసు చరిత్రకు సంబంధించిన వస్తువుల ప్రదర్శనాన్ని ఏర్పాటుచేశారు. ఆసందర్భంలో వారు మదరాసు చరిత్రనుగురించి ఒక చిన్నపుస్తకాన్ని ప్రకటింపనున్నారు, ఒక ప్రత్యేక చారిత్రక సంపుటాన్ని కూడా ప్రచురింపనున్నారు పెద్దలువద్దన్నా వారు ఈపనిని ఎందుకుచేశారు అంటారా? ఆంధ్రులు ఒకవంక మదరాసు మాది అంటున్నారు. అదివారిదికాదనేటందుకు చారిత్రకాధారాలన్నీ ఈసంపుటలో, ఈచరిత్రల చేర్చడం వారివాంఛ. కాగా వారీపనిని పెద్దలు వద్దన్నా చేశారు దీనికి ప్రతిగా ఆంధ్రులు ఇంతవరకు ఏమీ చేయకుండా వుండడం ప్రశంసనీయవిషయంకాదు.

౯. కీ. శే. డాక్టర్ జమ్మి వెంకటరమణయ్యగారు :—

ఆంధ్రభూమి శ్రేయోభిలాషులలో ఒకరైన శ్రీ డాక్టర్ జమ్మి వెంకటరమణయ్యగారు గతమాస 14–వ తేదీని మదరాసునగరంలో మైలాపురమున తమ స్వగృహంలో పరమపదించారని తెలుపడానికి మిక్కిలి విచారిస్తున్నాము. వారు కొంతకాలముగా మధుమేహవ్రణంతో తీసుకుంటూవుండి తుదకు ఆబాధతోనే పంచత్వమొందినారు, వారి పుట్టుక పూసపాటి విజయనగరాన 1872–వ సంవత్సరంలో. శిశువ్యాధుల నివారణలో స్థితప్రజ్ఞగల కవిరాజ నడ్లమూని సూర్యనారాయణశాస్త్రిలవారివద్ద వెంకటరమణయ్యగారు వైద్యవిద్యను అభ్యసించారు. శిశువుల లీవర్ స్లీప్లెన్ వ్యాధుల నివారణకు ఒక పరమహంస ప్రక్రియను కనుగొన్నారు. శ్రీయుత భూపాలరావు వెంకటరావు పంతులుగారి ప్రోత్సాహమున వారు విజయనగరమ్నుండి 1929 లో మదరాసుకువచ్చి ఇక్కడ స్థిరపడిరి. నాటినుండి వారి వైద్యం రాజధాని అంతా అల్లుకొన్నది. ఆవైద్యవృత్తిలో వారు కొలది ఇకరాని ధనాన్ని, యశోధనాన్ని ఆర్జించారు. భార్యను, ముగ్గురు కొమాళ్ళను, ఒక కొమార్తెను, పలువురు ఆశ్రితులను, పెక్కురు మిత్రులను, పలుగురు బంధువులను విడిచి వారు దివంగతులయినారు. వారి మరణము ఆంధ్రవైద్యలోకమునకు ఒక గొప్పనష్టాన్ని కలిగించింది. వారి పవిత్రాత్మకు శాంతికలుగునుగాక! వారికుటుంబమువారికి ఇందుతో సహానుభూతిని తెలుపుకొనుచున్నాము.

౯. ఆదర్శనీయుడైన సరిహద్దు రాష్ట్రప్రధాని :—

సరిహద్దు రాష్ట్రప్రధాని డాక్టర్ ఖాన్ సాహేబు అనేకవిషయాల్లో ఆదర్శనీయుడుగా అలరారుతు వున్నాడు. అతడు ఇటీవల ఒక విషయంలో న్యాయాన్ని ఉపలక్షించి తనకొడుకునే నిర్బంధించాడు. ఇప్పు ఇద్దరు గ్రామస్థులు అతనివద్దకువచ్చి ఒక జిల్లాకోర్టు గుమస్తా తమపనిచేసి పెట్టేందుకుగా కొంతలంచం కోరడని చెప్పారు. అప్పుడు ఆప్రధాని వారిచేతికి తాను సంతకంచేసిన ఒక నోటు ఇచ్చి వారికి కొన్నిసంగతుల చెప్పిపంపాడు, ఆగ్రామస్థులు ఆ ప్రధానిచెప్పినట్టే చేశారు. మరి పదినిముషాలకు పిమ్మట ప్రధాని అసిస్టెంట పోలీస్ కమీషనర్ ను వెంటపెట్టుకుని ఆజిల్లా కోర్టుకువెళ్ళి ఆగుమాస్తాను పరీక్షించాడు. నిజంచెపితే అతడ ఎట్టిశిక్షా వుండదని వారు చెప్పారు. అయినా ఆగుమాస్తా వినిపించుకోలేదు. అప్పుడు అంతా పరీక్షించార ప్రధాని సంతకంగల నోటు ఆగుమాస్తాబూటులో దొరికింది. అందుమీద ఆగుమాస్తాను నిర్బంధించారు ఆదర్శప్రాయుడైన సరిహద్దు రాష్ట్రప్రధాని లంచగొండితనాన్ని తగ్గించడానికి ఇన్నివిధాల కష్టపడుతున్నాడ కాని మనరాష్ట్రప్రధానో? ఎంతసేపూ ప్రభుత్వోద్యోగుల్ని వెనక వేసుకువస్తాడు. ఏ గాంధీ వడేనా పోలీసువాడ మిమ్మల్ని కొంటితే నేను కొంటినట్లుగా భావించి ఊరుకోండి అని ఉపదేసిస్తాడు. ఇంద్దంకీ అంతఅంతరముంద

హైదరాబాదు సంస్థానంనుండి రెండు సంతోషవార్తలు:—

ఈమాసములో హైదరాబాదు సంస్థానాన్నుండి రెండు సంతోషవార్తలు వినవస్తున్నాయి. హైదరాబాదు నూతనరాజ్యాంగ సంస్కరణ ప్రణాళిక ప్రచురించబడడమూ, ఆంధ్రపుత్రుడైన సర్ ముత్యాల వెంకటసుబ్బారావు హైదరాబాదు ప్రభుత్వంవారి బీరారు ఏజెంటుగ నియమింపబడడమూ. బీరారు విషయంలో నైజాము సర్కారుకున్నూ, బ్రిటీష్ సర్కారుకున్నూ 1936 లో ఒడంబడిక కుదిరింది. ఆఒడంబడిక ప్రకారం నియమింపబడ్డ మొదటి బేరారు ఏజెంటు ఆంధ్రుడు కావడం నిజాము రాష్ట్రంలో సగానికిపైగా వున్న ఆంధ్రులకు ఆనందకరవిషయం. ఈపదవికి గౌరవమే కాక బాధ్యతకూడ విశేషంగానేవుంది. ప్రతిభావంతులైన శ్రీసుబ్బారావుగారీబాధ్యతను బాగుగా నిర్వహించే విషయంలో సందేహింపవలసినపనివుండదు.

మనమంత్రులు, మనకార్యదర్శులు గమనింపదగ్గవిషయం:—

మధ్యమాగాణంలోని కాంగ్రెస్ మంత్రివర్గాన్ని ఆరాష్ట్ర రాజధాని నాగపురాన్నుండి ప్రచురితమయ్యే 'హితవాద' పత్రిక తీవ్రంగా విమర్శిస్తూవుంది. ఆరాష్ట్రపు స్థానికస్వపరిపాలనశాఖామాత్యుడైన పండిత డి. పి. మిశ్ర ఇటీవల ఆపత్రికకు చందాపంపిస్తూ ఇట్లు ఉత్తరంవ్రాశాడు: "అయ్యా! మీబిల్లు అందింది. నాకు చందాపంపడానికి చాలా ఆనందిస్తున్నాను. హెచ్ జి. వెల్సు వ్రాసిన ఇటీవలినవలల్లో 'హోలీ టెర్రర్' అనేది ఒకటి. ఆనవలలో నాయకుడు ఒక వార్తాపత్రికాసంపాదకుణ్ణి అర్థిస్తాడు: 'సంపాదకమహాశయా! నన్ను మరిచిపోవద్దు. మీపత్రికకాలాల్లో నన్ను అస్తమానూ తిడుతూవుండండి.' ఆనవలలోని నాయకుడికంటె నేను చాలా అదృష్టవంతుణ్ణి అనుకుంటాను. ఏమంటే నేను అడక్కుండానే నన్ను మీరు నిండా తిట్టిపోస్తున్నారు. మధ్యమాగాణంలో కొన్నిపత్రికలు ఇటీవల నన్ను విమర్శించడమే ఒకపనిగా పెట్టుకున్నాయి. అట్టి పత్రికలన్నిటినీ మీపత్రిక తలతన్నింది. నిదర్శనంగా జూన్ 18-వ నాటి మీపత్రిక సంచిక చూడండి. ఇందాకొరకు మీరు పంపినబిల్లున్నూ, ఆసంచికయున్నూ నాకు ఏకకాలంలోచేరాయి. ఆపత్రిక ఆరంభంలో మూడుకాలాల హెడ్డింగ్‌గల నాలుగుకాలాల వ్యాసంలో నాగపురము, జబ్బలపురంలో మునిసిపల్ కమిటీలను గురించి వ్రాస్తూ నన్ను దుష్టబుద్ధిగా నిరూపించివున్నారు. అంతేకాదు. అదేసంచికలో 3-వ పేజీలో రెండుకాలంల హెడ్డింగులో నను తిరిగి ప్రత్యక్షమైవున్నారు. 7-వ పేజీలోనూ అంతే. మళ్ళీ 8-వ పేజీలో సంపాదకీయంలో నామీద ఆక్రమణ మొనర్చబడింది. తిరిగి 12-వ పేజీలో రెండుకాలాల హెడ్డింగుగల వ్యాసంలో నామీద విమర్శవుంది. 13-వ పేజీలోకూడా నేను అదేస్థలాన్ని ఆక్రమించివున్నాను. కనుక మీబిల్లు మొత్తముకంటె హెచ్చువిలువగల ప్రకటనే నేను మీపత్రికవల్ల పొందుతూవున్నాను. కాగా మీబిల్లు మొత్తాన్ని ఇంతతొందరగా పంపించివేస్తూవున్నాను. ఈచెక్కుతోబాటు నాకృతజ్ఞతాపూర్వకవందనాల్ని కూడా అందుకోవలసిందిగా కోరుతూవున్నాను. అయితే ఈకృతజ్ఞతాప్రకటనవల్ల నాకు ఉద్దిష్టమైవుండిన మీపత్రికస్థలంలో ఏమీ తగ్గుదల వుండదని ఆశిస్తున్నాను. పైగా నాఈ ఉత్తరాన్నిగురించి మీసంపాదకీయంలో ప్రస్తావిస్తారనికూడా ఆశిస్తూవున్నాను. ఈసారిమీకు నేను చందాకట్టేసమయానికి ఇంతకంటె హెచ్చు కృతజ్ఞత తెలపడానికి నాకు అవకాశం ఇస్తారని నమ్ముతున్నాను." మధ్యమాగాణాల స్థానికశాఖామాత్యుడు ఈరూపంగా అయినా పత్రికకు చందాకట్టినందుకు మెచ్చుకోవాలి. మనస్థానికశాఖామాత్యుడు తెనుగుపత్రికల్లో విమర్శవుంటుంది కాబట్టి వాటిని ముట్టుకోనన్నాడు. ఒక్క మన స్థానికశాఖామాత్యుడేకాదు మన ఇతరమంత్రులున్నూ, మన పార్లమెంటరీ కార్యదర్శులున్నూ ఇదేవారం పారాయణచేస్తున్నారు. రాగనైనా, పగనైనా మనమంత్రులు, వారికార్యదర్శులు పత్రికలు చదవరు.

'సినీమాతీసేవారు చూచేవారి ఉద్దేశాలను కొంచెము గ్రహించుకోవాలి.

సినీమా
తీసేవారు : చూచేవారు

"గృహలక్ష్మిలోని వేశ్యను త్రిప్పడానికి జడ్జి సైతము లా వదలి సత్యము, ధర్మములకొరకు పరుగెత్తవలసి వచ్చింది ... వందేమాతరంలో అయిదులక్షల రూపాయీలు సంపాదించుకొన్న పెద్దమనిషి ముందు భార్యా పిల్లడిని వెదకి పట్టుకోలేక పోయినాడా ఇంత పోలీసు బందోబస్తీ ఉన్న రోజుల్లో ?

రచయిత :

శ్రీగిడ్రాజు రామారావు

ఈ రోజుల్లో సినీమా తీసేవారు తీస్తున్నారు. చూచేవారు చూస్తున్నారు. ఎవరి సరదా వారిదే. కాని పరస్పరము సంబంధాలేమైనా ఉన్నాయా అని ఆలోచిస్తే డబ్బు సంబంధము తప్ప విశేషమేమీ కనుపించదు. పోనీ ఆ సంబంధమేఅనుకొంటే పావలాలు సంపాదించుకొని నిర్మాతలు కుబేరులౌతున్నారా? అది యును లేదు. పాపము! జనులు చూచే సంబంధము పెట్టుకొని ఏమైనా నేర్చుకొంటున్నారా? అదియును లేదు. ఏదియును లేనప్పుడీ సరదా ఎందుకు వచ్చింది? ఈధనప్రవాహము ఎక్కడకు పోతున్నది? కొంపలు మూంచుకొని పోయే రోజుల్లో వీరి యుభయులకు యీసరదా లేమిటి? పుణ్యమా, పురుషార్థమా?

కాదు, కాదు. సినీమాలో కళవున్నది. సాహిత్యము, సంగీతము, శిల్పము మొదలైన కళలెన్నో వున్నాయి దీనిలో. కళకు మానవజీవితముతోనే సంబంధమున్నది. ఈ రెండు పరస్పరం వుపకారక్రియలు. కళలేని జీవనము నిరర్థకమైనది. మనుష్యుడు పనికొరకే పుట్టినాడు. పని వున్నచోట ఆలోచన వున్నది. ఆలోచన వున్నచోట బుద్ధి నిలచును. బుద్ధిగలచోట కల్పనాశక్తి వుండును. ఈ శక్తిగలవాడు పైకి వస్తాడు. అతడు సంఘానికందంతీసికొని వస్తాడు. అతడు లేనిసంఘము సంఘమే కాదు. కళ జీవనానికి ఆధారము. జీవనము కళతో గూడినది. ప్రకృతి, పురుషుడు వీరే! రెండును విడిగా నుండజాలవు.

అందుకనే కొంతలు ప్రతిమానవు సినీమా అంటే అట్టె ఉబికిపోతాడ ప్రకృతిలోనున్న కళఅంతా సినీమా యున్నదన్నమాట! అంతేకాదు సినీ లో సాహిత్యమున్నది. మనసును గింపజేయు సంగీతమున్నది. సాహి మనేది మానవుని జీవితములోనుంచే ట్టింది. అతడు కలముపట్టుకొని వ్రా నదే సాహిత్యము. ప్రకృతి ధర్మా అక్షరాలలో వ్రాసిపెట్టినదే సాహి ము. స్వధర్మాలను స్థిరముగా వ్రా పెట్టినదే సాహిత్యము. త్యాగరాజ బుద్ధుడు, మీరాబాయి, తులసీదాసు సాహిత్యాలు అందరి జీవితాలకు సంబ ధించిన ధర్మాలు. వారివి సాహిత్యవ తోకూడిన జీవితాలు, లేక జీవించుచున సాహిత్యము.

జీవనములో సాహిత్యము స్థిరముగ నాటుకొన్నప్పుడే ఆజీవన ముచ్చద లో నుండును. జీవనము సరిగా కుది టందుకు, ఇతరుల జీవనము మనోవృత్త లు తెలిసికొనేటందుకు, పరస్పర సంబ ధాలను తెలిసికొనుటకు, ప్రకృతి గర ములో ఇమిడియున్న రహస్యాలను తె సికొనుటకు, యుగధర్మస్థాపనకు, క్రొ రచనలకు, నూతన నిర్మాణమునకు, మసృష్టికొరకు, అభివృద్ధికొరకు, మాన సంఘమునుదానిని ఒక్కటిగా స్థాపించ కొనుటకు సాహిత్యము కావలసియు న్నది. సాహిత్యముయొక్క అంతరంగి రూప మొక్కటే. ఏదేశములోనైన సరే, ఏభావమయినాసరే! ఈ సాహిత్య ములో పరమార్థమైన సౌందర్యమున్నది

ౌందర్యము, కళ, సాహిత్యము ఇయ్యావి
వనముయొక్క ఆంతరికసంబంధమును
సంచుతాయి. సౌందర్యమున్నచోట
ళ యున్నది. సాహిత్యమున్నచోట
ళ యున్నది. కళ యున్నచోట జీవ
యున్నది. ఏవిూలేనిచోట జీవమే లేదన్న
ాట!

కళ అంటే ముక్తసరిగా చెప్పా
ంటే మెదడు, మనస్సు, శరీరాలకు
నందంగూర్చే వస్తువు. కేవలము ఆకర్ష
ణీయమైనదేకాదు. దాని ఛాయ మన
్రిమలను దూరము చేయగలదు. కళ
లననే జీవితములో సౌందర్యము, సుగం
ము, ధ్వని పుట్టుచున్నది. ఆ సౌందర్య
ు పరమార్థమైనది. ఆ సుగంధమే యశ
స్సు. ఆ ధ్వనియే ఆనందాలాపన. ఇవి
ల్పనలు కావు.

సినీమాలో ఇంతశాస్త్రముంటే చూడ
ుండా తప్పుకోగలమా అంటే, ఉంటే
ప్పుకోలేము నిజంగా. ఈమధ్య రాగూ
ుగారు "సినీమాభాష సరస్వతీమంది
ాన్నివదలి కుబేరమండలానికి పోతోం
" అన్నారు. కావచ్చును. జనసామా
న్యానికి భావగర్భితమైన సులభశైలి
ాసే భావ ఉండాలన్నారు పెద్దలు.
ాలావరకు సినీమా నిర్మాతలు ప్రయత్ని
ృనే వున్నారుకాని వెంకటేశ్వరమా
ాత్మ్యములోని పద్యాలు కీర్తనలు భాష
ంగతి సరేగాని, అందులో రసాలు
లంకారాలుగూడ కలిసినాయి. పాప
ు అర్థముగాని పెద్దమనుష్యుల హృద
ాాలెంత కష్టపడిపోయినాయో!

నాటకానికి ఇంకోరూపము సినీమా
నుకోండి. నాటకము శిక్షకోసము పె
ందే. ఋగ్వేదంలోంచి కథ, యజు
ర్వేదంలోంచి అభినయము, సామవేదం
లోంచి సంగీతము, అథర్వణవేదంలోంచి
రసాలు, భావాలు తీసికొని నాట్యకళ
పోషింపబడింది. ఈ కళవలన పండిత
పామరులకు కూడ ఎవరికి కావలసిన
విద్య వారికి నేర్పాలని వుద్దేశ్యము.
పండితుల కెందుకయ్యా యీగోలఅంటా
రేమో, నేను సమాధానమిస్తే తంటా
వస్తుందని జర్మన్ పండితుడు నార్డో
చెప్పింది వ్రాస్తాను. Degenerates
are not always criminals, prostitutes, anarchists ond pronounced lunatics, they are often authors and artists అదేకాకుండా
పరోక్షవాదమని, ఆదర్శవాదమని,
ఇంద్రియార్థవాదమని, తథ్యవాదమని,
మిధ్యావాదమని, రహస్యవాద
మని, ఏమేమో ఇరవైరెండు వాదా
లున్నవి. ఇవి అన్నియు అభినయ
కళకు సంబంధించినవే. పేర్లు పెద్దవిగా
వున్నను విషయాలు చాలా తేలికగా,
సులభముగా చెప్పవచ్చును. కళ అంటే
కళకోసమే అని దొరలంటారు. కళ
కళకోసమైనా సరే నీచసాహిత్యాన్ని,
నీచనృత్యాన్నీ, నీచప్రవృత్తిని చూపించ
డానికి భారతీయకళ ఒప్పుకోదు. తెగిం
చి తీసేవా రున్నారనుకోండి. తెగించి
చూసేవారు తక్కువైపోతారు. వీరిద్ద
రకు ఇదే సంబంధము.

కళ అనేది కళకొరకు పనిచేసినను,
అది ఒక ఆదర్శాన్ని నిర్మింపగలుగునప్పు
డే కళ అనుపించుకొనును. ఆదర్శము
లేకుండా, ఆనందములేకుండా, సంఘా
నికేమీ లాభములేకుండా యుండేకళ
కళగాదు. When you dance I wish you a wave of the sea
అని షేక్సిపియరు మనుష్యుని ప్రకృతిని
కలిపివేసినాడు. కళ శబ్దధ్వనిచేత శరీర
ములో ప్రవేశించును. శబ్దమును గ్రహిం
చుటవలన కలుగు భంగిమము కళ. అది
యే తిరిగి ఆనందము నిచ్చును. ఎందు
వలన? ఒకనిభావము మరియొకనికి చేష్ట
ఆయినది. అతని చేష్టలో ఇతను భావ
మును గ్రహించినాడు. ఈచేష్టయే కళ.
మన దేశములో 64 కళ లున్నాయని
చెప్పుచుంటారు. గీతము, వాద్యము,
నృత్యము, చిత్రము, విలువిద్య, శయన
రచన, భూషణము, విజ్ఞానము ఇట్లాం
టివి. భౌతికజీవితములో ఏదో ఒక కళ
దానిలో కలిసియున్నప్పుడే అది సమ
గ్రమైన దన్నమాట! కళకు కల్పనాశక్తి
యున్నదన్నాను గదా! కల్పనాశక్తి,
సత్యము యీరెండు జగత్తునుదాటి ఎక్క
డో కలిసిపోతాయి. అదీ పరమానందము.

కళను పట్టుకొని ఇంతసాగదీసినారు
గదా, కళముందా-మనిషిముందా పుట్టిం
ది అంటే చెప్పలేము. ఎప్పుడు పుట్టిందో
ఏమోగాని విజ్ఞానమభివృద్ధిఅయిన కొద్దీ
ఇది పనిచేస్తూనే వున్నది. విజ్ఞాన మెప్పు
డు పుట్టిందంటే ప్రస్తుతము చెప్పుకోతగి
నదికాదు. సినీమా ఎప్పుడు వచ్చిందో
చెప్పుకొందాము.

సినీమా తీసేవారి ఉద్దేశ్యము చూచే
వారి కిప్పటికి తెలిసి వుండవచ్చును.
వుద్దేశ్యముంటే శాస్త్రప్రకారము జరు
గుచున్నాయా అని ప్రశ్న రావచ్చును.
దేశకాలపరిస్థితులను ఏవో మార్పులు
కలుగుతూ వుంటాయి. జనాన్ని అను
సరించే సినీమాలు తీస్తారుగాని వారి
ఇష్టము వచ్చినవి వారు తీయరుగదా!
తీసేవారికి చూసేవారే ఆధారము! చూ
సేవారికి తీసేవారే ఆధారము! వీరిద్దరు
వీపులు రాసికొంటే ఏమి రాలుతోంది?
తీసేవారిని, చూచేవారిని గురించి ఇంత

కాలానికి మాట్లాడుకోవలసి వచ్చింది. ఇప్పటికి ముప్ఫయి సంవత్సరాలయింది మనదేశములో ఈపరిశ్రమపుట్టి సినీమామాచేవాడు ఒక్కసారైనా మంచి సినీమా చూచి 'ఎవడు పెట్టాడ్రాదీన్ని' అని అనుకొని ఆశ్చర్యపడతాడు.

దాదాసాహెబ్ ఫల్కే అనువాడు బరోడాలోని మరాఠీ పెద్దమనిషి. ఇతనివి ఆదిలో బ్లాకులుచెక్కడం మొదలైన అచ్చుఆఫీసుపనులు. మంచి తెలివిగలవాడు. అచ్చుఆఫీసు పనులు బాగా నేర్చుకుంటానికి ఇంగ్లండు ప్రయాణమైనాడు. పోతూ పోతూ జర్మనీ వెళ్ళినాడు. అక్కడ సినీమా నడవడం చూశాడు కళాప్రియుడుగనుండి నిమిషంలో గ్రహించాడు. శ్రమపడి యీ క్రొత్తవిద్య నేర్చుకొన్నాడు. 1913 లో భారతదేశమునకు తిరిగి వచ్చి నాలుగువేలఅడుగులలో చిన్న సినీమా 'హరిశ్చంద్రనాటకము' తీశాడు. అతనికి ఆబాచిటినీసు అనే బొంబాయి వర్తకుడు ధనసహాయం చేశాడు. 1915 సంవత్సరము అయ్యేసరికి ఆరు సినీమాలు తీశాడు. అవి యుద్ధంరోజు లవడముచేత రాఫిలుముదొరకలేదు. అందుకని చిన్నచిన్నవిగా తీశాడు, తరువాత 1916 వరకు ఏమీ తీయలేదు. ఈలోపుగా ఇండియా అంతా తిరిగి తనకు కావలసిన విషయాలు, ప్రజామోదకరంగా వుండటాని కేఫిల్ములు బాగుంటాయి, మొదలైనవిగ్రహించుకున్నాడు. హిందుస్థానీ ఫిల్ముసుఅని ఇతని కంపెనీకి పేరు. 1931-వ సంవత్సరమున ఇతనికి 3 లక్షలు రూపాయిలు నిలువవుంది. తరువాత ఇతనికంపెనీ ప్రభాత్, శాలినీ అలి రెండుగా చీలిపోయింది.

ఇతని కంపెనీయొక్క పతనానికి కారణము ఆర్థికదుస్థితియే. 19 8 లో తీసిన 'కృష్ణజన్మ'లో ఇతని కూతురు ఆరేండ్లపిల్ల నటించినది. దీని తరువాత ఇతను కంపెనీ విడచి కాశీకిపోయి హరిభజనలో మునిగిపోయెను. కళాప్రియుడూరకుండగలడా? నాటకములలో దిగినాడు. ఇంతలో పూనాలోని భారత్ ఫిల్ముసువారు ఇతనికి ప్రొడక్షన్ అడ్వైజర్ పదవి నిచ్చిరి. ఆ కంపెనీకి ఇతను చాలా సహాయముచేసెను. సినీమా టెక్నిక్కును చాలమందికి బోధించి గొప్ప దేశోపకారము చేసెను. 1922 మొదలు 29 వరకు ఇతని కంపెనీ వుచ్చదశలో వుండెను. ఒక్కొక్క ఫిల్ముకు పదివేలుమాత్రమే ఖర్చుపెట్టుచుండెను. 1929 టెక్నికలరు బొమ్మలుకూడ వచ్చెను. ఇతను తీసినవానిలో పురాణగాథలు, చారిత్రాత్మకములు వున్నవి. తదుపరి టాకీల ప్రభావమువలనను, కంపెనీల అభివృద్ధివలనను ఇతనికంపెనీ పడిపోయెను. మరల కొల్హాపూరుపోయి కొల్హాపూరు సినీటోనుకంపెనీ స్థాపించి గంగావతరణము తీసినాడు. ఇతని చాకచక్యము, బుద్ధిసూక్ష్మత ఆశ్చర్యభ్రతము.

ఆరోజులలో కలకత్తాలో మదన్ తియేటర్సు అని ఉండేది. వారుకూడ పౌరాణిక గాథలే తీశేవారు. ఇంపీరియల్ పిలిమ్ కంపెనీ ఎం. ఇరానీ ఆధిపత్యము క్రింద నడిచింది. వీరుకూడ ప్రాత గాథలే తీశారు. 1928 లో సినీమాలయుగము గ మంతరించింది. వాక్యగముతోపాటు సాంఘికచిత్రాలపై గాలిపారింది. అది మొన్న మొన్ననే ఇది బాగా మదరలేదు. అంమగలన సాంఘికముగా బయలుదేరిన కథ చివరకు దైవికముగా మారిపోవుచున్నది. చింతామణివంటి గొప్ప వేశ్యను త్రిప్పడానికి శ్రీకృష్ణుడు వచ్చినాడు. గృహలక్ష్మిలోని వేశ్య త్రిప్పడానికి జడ్జిసైతము'లా'వదలి స ము, ధర్మములకొరకు పరుగెత్తవ వచ్చినవి. చూచేవారికి బాగానే ఉం యిగాని ఇవివాస్తవమైన జీవితానికి గేసంఘటనలు కావు. సంఘములో ఎని మంచివి ఎన్నో చెడ్డవి మనకు కనుపి ఉంటాయి. మంచికి మంచికలుగుతుం చెడుకు చెడు కలుగుతుంది. ఇందు దేవతలను, ఆకాశవాణిలను కల్పింప సరములేదు. అట్టి చెప్పడును కలుగ కూడ. నేటి సాంఘికచిత్రాలలో కలితీ చూస్తున్నాము. కలితీ సరు కంటె అసలైనసరుకు మంచిదిగదా!

సాంఘికచిత్రాలు సంఘాన్ని బా చేయడానికి పనిచేస్తాయి. అందు ఉండే ప్రతివ్యక్తి ఏదో నీతిబోధిం పోతాడు. అట్లా ఉపయోగించని మాలు చూచేవారి సమయాన్ని, ధనా మ్రింగుతున్నాయన్నమాట! కొంద రచయితలు చివరకు కథనెట్లా దింప అని గందరగోళములో పడిపోతా దైవికముగా త్రిప్పడాని కిష్టముండ సంఘానికేదో బోధించడానికి ప్రయ స్తారుకాని యీలోపుగా పాళీ పోతుందో ఏమికర్మమో విషాదా ముగా మారిపోతుంది. చూచేవారి స్సులు చివుక్కుమంటాయి. వందే తర మిూప్రమాదాన్ని కొద్దిలో త కున్నది. ఆయినను అయిదులక్షల రూ యిలు సంపాదించుకొన్న పెద్దమ ముందు భార్యా పిల్లడిని వెదకి పట్టు లేక పోయినాడా, ఇంతపోలీసు బం బస్తీ ఉన్నరోజుల్లో? ఫిలుముచూ వానికిది తట్టకపోదు. అందుకనే సినీ

తీసేవారు చూచేవారి ఉద్దేశాలను కొంచెము గ్రహించుకోవాలి.

కేవలము వ్యాపారాశయముతో తీసే సినీమాలు చూచేవారితో అంతగా పని పెట్టుకోవు. ఏతప్పువున్నాసరే, ఏమాత్రిరిగా వున్నాసరే ప్రచారముతో అంతా ఎగిరిపోతుందనుకుంటారు. జనులనాకర్షించడానికి ప్రచారము చాలా చాకచక్యముతో చేస్తారు. నిజంగా ప్రచారమనేది ఒక కళ. దీనిమాయలో ఆబాలగోపాలం పడిపోతారు. దీనిలో మంచి ఆకర్షణశక్తి ఉంది కనుకనే ప్రచారమునకు జనులు లొంగిపోతారు. ఒకతార పైకి రావాలన్నాసరే, పడిపోవాలన్నాసరే ప్రచారములోనే ఉంది. ఒక్కొక్కరి జీవితపరిమాణమును మార్చగలశక్తి దీనికున్నది. దీనిని ఇంగ్లీషులో పబ్లిసిటీ అంటారు. ఇంత విచిత్రశక్తిగల యీ మంత్రములోని తత్త్వమును పరిశీలిద్దాము.

ఇచ్చిపుచ్చుకొనే పద్దతి ఎప్పుడు ప్రారంభించిందో అప్పుడే ప్రచారము ప్రారంభమైంది. మూలమూలకు ఏవిషయమైనా ప్రాకవలెనంటే ప్రచారమే ప్రధానాంగము. పూర్వకాలము డప్పులు చాటింపులతో ప్రచారముజరిగేది. అచ్చుయంత్రాలు వచ్చినతరువాత కాగితాలు పంచిపెట్టియు, పెద్దపెద్ద అక్షరాలతో అచ్చుగ్రుద్దిన కాగితాలు గోడలమీద అంటించియు పనిజరుపుకొనుచున్నారు. రైళ్ళువచ్చిన తరువాత దేశమంతా ప్రచారము సులభముగా జరుగుటకు వీలయినది. వార్తాపత్రికలవలన ఇంకా ప్రచారముసాగింది.

ఒక వస్తువునుగురించి ఆకర్షణీయముగా వ్రాయుట సులభమైనదికాదు, కాగితములో చదివినవెంటనే ఆవస్తువును కొనుటకుగాని, ఆసినీమాను చూచుటకుగాని బుద్ధిపుట్టి తీరవలసినదే! కొందరు బొమ్మలువేసి దానిక్రింద ఏమేమో వ్రాస్తారు. సాధారణముగా బొమ్మలోని భావానికి, వ్రాతలోని భావానికి సంబంధముండదు. కొందరు అసలును మించి ఉత్ప్రేక్షలో వ్రాస్తారు. ఇటువంటి అసభ్యాలుండుటచేత ఆఫిల్ముమీద అభిమానం పుట్టడానికి బదులు అసహ్యం పుట్టుతుంది. ఇందువలన ఫిల్ముకు రాబడి తగ్గిపోతుంది. ఈప్రమాదము విదేశాలలో సంభవించింది. తీసేవారి మోసంలో చూచేవారు పడుటలేదు. అందువలన 1911 సంవత్సరములో పెద్ద ఆందోళనజరిగింది. దానితో డాబుసరి ప్రచారము తగ్గిపోయింది. మనదేశములో అట్టి ప్రతికూల ఆందోళన యింకా ప్రారంభింపబడలేదు.

1930-వ సంవత్సరములో అమెరికాలో యీడాబు ప్రచారాన్నిగురించి కొంత అలజడిజరిగింది. జనము ఒకసారి మోసపోగలదుగాని పదిసార్లు మోసపోజాలదుగదా! డాబుప్రచారమువలన క్రమేపి విలువతగ్గుచుండునుగాని హెచ్చదనియు, సహజత్వములోనే ఎక్కువ గౌరవమున్నదనియు, వారు తెలిసికొన్నారు. అప్పటినుంచీ డాబు కొంచెము తగ్గింది.

ఒక క్రొత్తవస్తువును దేశములో దింపేటప్పుడు ప్రచారకర్తలు ఆవస్తువు యొక్క పుట్టు పూర్వోత్తరాలు ఆలోచిస్తారు. బజారులో దానికెంత అవసరమున్నది, దానితో తులతూగేవి ఇంకా ఏమైనా వున్నాయా, ముహూర్తము మంచిదేనా (సరియైన సమయములోనే వచ్చినదా) దేశములోని ఆర్థికపరిస్థితులెట్లావున్నాయి, ఎంతకాలము వస్తువుకు చలామణీ జరుగుతుంది, ప్రచారమువిషయములో ఇతరు లేయే పద్ధతులనవలంబించారు, వారి జయాపజయాలు ఎట్లావున్నాయి, ఎటువంటిభావ విజ్ఞాపన కుపయోగింపబడుచున్నది మొదలగు వానిని బాగా ఆలోచించి పనిలో దిగుతారు. ఈపనిని చేసేవారు ప్రచారవిభాగమువారుగాని సినిమా తీసేవారు కాదు. ఆయినప్పటికి వారికికూడ ఒక విభాగముంటుంది. విదేశాలలో Market Research శాఖలుంటాయి. సినీమా తయారైన వుంటనే Publicity Scheme ముందుగానే తయారుచేసికొంటారు. మనదేశములో ఇంతపని చేయడానికి ఏ కారణము చేతనో సాహసముచాలదు. పోనీ, ఎన్నో Advertising agency లున్నాయిగదా, అవి ఇంతపెద్దపనిని పూనుకుంటానికి జంకుతాయి. అందువలన సినీమాకంపెనీలకు సంబంధించిన ప్రచారవిభాగమొకటి వుంటుంది. అది కొంతవరకు ప్రచారకార్యము నెరవేరుస్తూ వుంటుంది. ఈవిభాగములోనివారు చాలా అనుభవముగలవారై వుండవలెను. లేకపోతే ప్రచారానికి పెట్టిన పెట్టుబడి దండగ అనిపిస్తుంది. ఈభావముతో కొంతమంది ప్రచారవిభాగాన్ని పెట్టుకోరు. ఇది అవివేకము. ఎంతకొంచెము పెట్టుబడిఅయినాసరే, అంతకొంచెము ఫిల్ముకు విజయమనియే నమ్మవలసియుండును. విదేశాలలో సాధారణముగా పెట్టుబడికి సమానముగా ప్రచారానికి ఖర్చుపెడతారు.

—'ఇంకావుంది.'

స్థానేశ్వరము

[భారతస్వాతంత్ర్యసమాప్తి]

రెండు అంకాల చిన్న నాటకం

రచయిత :

అత్తిలి సూర్యనారాయణమూర్తి

౧ అంకము

*

౧-వ రంగం

స్థలం :—స్థానేశ్వరప్రాంతం.

సమయం :—సాయంకాలం.

[మొహమ్మద్‌గోరీ గుడారానికి వెలుపల కూర్చుంటాడు, దిండ్లనానుకొని ; రత్నకంబళంమీద. హుక్కాగొట్టంపక్కగాఉంటుంది.

అంచుటెక్కలనుబోలే ఉడుపులు. గంభీరవదనం. హుక్కామధ్యమధ్య పీలుస్తూ 'ఆహా' అంటూ బొమముడివేస్తూ ఆలోచనాధీనుడై ఉన్నాడు.

నాల్గుబారల దూరంలో, విచ్చుకత్తులతో, ఇరువైపులనుంచీ యొకనికి ఎదురుగా యింకొకడు నడుస్తూ కాపాయిస్తూంటారు. జవానుల సుర్వాలు తెల్పు ; చొక్కాలు నలుపు.

గుడారానికి పక్కగా మరో నౌఖరు. ముఖానికెదురుగా పెట్టుకున్న పెద్దబాకుతో, అటెన్షను గా నిలబడి ఉన్నాడు.

గోరీనేత్రాలులాగే సూర్యబింబంకూడా రక్తిమ దాలుస్తుంది. . ఉన్నట్లుండి. . .]

గోరీ

ఎవడురా అక్కడా ?

గుడారానికి పక్కగల నౌఖరు

(ఒకటిరెండడుగులు ముందుకు వచ్చి వంగి) జహాఁపనాహ్—సలాం

గోరీ

కుతుబుద్దీన్‌కో బులావ్

నౌఖరు

సలాం :—[వెన్నుత్రిప్పకుండానే వెనక్కి నడచిపోతాడు; సలాం పెడుతూనే]

* * *

[రెండునిముసాలల్లో, తెల్లలాగు, ఎర్రటి అంగరఖా, తెల్లటో... లతోనూ, నడుముకు వ్రేలాడేక... ధళుకులలో, ఎడమభాగాన్నించ... కుతుబుద్దీన్ ప్రవేశిస్తాడు. విశా... మైన యురంపైన చంద్రవంక ... ఉస్తూంటుంది.

అల్లంతదూరాన్నించే, వం... వంగి సలాము లర్పిస్తూవస్తాడ... అధికాలోచనచే పరాకుగా మ... ప్రక్కచూస్తోండే గోరీ మొహ... మ్మద్, మరోనిముషంవరకూ గ... నించకపోయినా, వంచిన శిరా... బెట్టుకొన్న సలాంముద్ర కుత... బుద్దీను కట్లాగే ఉంటుంది.

హుక్కా పీల్చి, పొగనుఇవత... వైపునకు వదల్తూ చూస్తాడ... గోరీ మొహమ్మద్,కుతుబుద్దీన్‌ను...

* * *

గోరీ

ఎంతసేపైంది ?

[అప్పుడు నిలువునా నిలబడ్డ]

కుతుబుద్దీన్

జీ సర్కార్. తమయాజ్ఞ. ... టనే వచ్చాను.

[గోరీ కారాజవానులవైపు ... కసారి సార్థకవిలోకనాలు ... తాడు. ఏప్రక్కవార లాప్రక్క... వెనుకకు నడచే నడకలో యేదె... మిదిబారల్లో మొఖాల కెదురుగ... తళతళలాడే కత్తులుంచుకొని బ... మ్మలులా నిలబడతారు.

గోరీ

కుతుబ్ ! అల్లా-వారి దయవ... చే యీ పాలు తప్పక గెలుస్తాం...

సర్వప్రవక్తలైన మొహమ్మద్ వారి సంతతి వృద్ధిపొందాలంటే భారతీయరాజ్యానికి అధిపతులగుటకంటె మార్గంలేదు. నాపూర్వులు— యీ... సంగతి..

కుతుబుద్దీన్

సర్కార్! పూర్వం యీ దేశానికి వచ్చిన వారెవ్వరూ యీ దూరదృష్టాలోచనలు చేయలే...దు. ధనరాసులను కొల్లగొట్టుటతోనే తృప్తి-చెందారు.

గోరీ

ఐతే— వారెవ్వరికీ సాగనిదీ!...

కుతుబుద్దీన్

జహాఁపనాహ్! మనకు - ఒకటీ...

గోరీ

ఔనౌను- అప్పట్లో మన ధూర్తతే అంతచేసింది- అహ్హాహ్హాహ్హా! ఆ ముసల్ది చక్కటి నీతి తెల్పింది. 'వేడిరొట్టె నుయ్యాన్ని విఱువబోతే చుఱ్ఱుమంటుంది; చుట్టూ అంచులు తింటే అదే చల్లారుతుంది'— మంచిదారి. కనపరిచింది. కదూ!?

కుతుబుద్దీన్

సర్కార్! సూక్ష్మగ్రాహులగు తమకు ఆవాక్యాలు రాజనీతిసూత్రాలైనాయి. పంజాబ్ రాజుల్ని పట్టకపోతే...ఏనాడో...

గోరీ

ప్రస్తుతం?

కుతుబుద్దీన్

అల్లావారి మూర్తులయిన తమకు అపజయం అన్నమాట లేదు.

గోరీ

[సాలోచనంగా వారచూపుల్లో]

చాటుదారి...ఒకటీ- రెండు. ఈసారి కరుణించకపోవచ్చు. విషయం తెలుస్తే—చక్రవర్తి సామాన్యుడు కాడు.

కుతుబుద్దీన్

జయచంద్రరాజా రెండుమైళ్ళలో విడిసాడు సైన్యాలంతో. చారులు - స్నేహం - సూచిస్తారు.

గోరీ

ఆఁ! ఆతడు చక్రవర్తికి పిల్లనిచ్చిన వాడని వినికి?

కుతుబుద్దీన్

జీ, హుఁ? అంతఃకలహాలు భారతీయులలో ప్రేమబాంధవ్యాల మాటే తలఎత్తనివ్వవ్.

గోరీ

[కొంచె మిఱునటూ కళ్ళకెంపుల ప్రసరిస్తాడు. కుతుబుద్దీన్ మెల్లగా గోరీ ప్రక్కకేగి మోకాలు వంచి సావధానుడౌతాడు కూర్చుని]

[గోరీ మెల్లగా]

స్వజాతిలో విద్రోహం. ఏమరిపాటు ముప్పు. [కుతుబ్ వెన్నుచఱచి] భద్రం.

కుతుబుద్దీన్

[లేచి నిలబడి, కత్తితీసి ముద్దిడి] సర్కార్! సలాం. ఆజ్ఞ.

[తెఱ]

*

౨-వ రంగం

స్థలం:—ఢిల్లీకోటలోని అంతఃపుర మహలు.

సమయం:—ఉదయం 9- గంటల ప్రాంతం.

[ఉదయభానుని లేతకిరణాలు, జాలకమ్ములలోంచి గదిలోనికి తొంగిచూస్తూ, కుడ్యాల్ని వ్రేలాడే, పాండవజేష్ఠాభిమన్యుల చిత్రాల కపరంజిమలామా చేస్తూంటాయి.

మహారాణీ సంయుక్తాదేవి, వేసలి సవరించుకుంటూ ప్రవేశం. మెఱుపుతీగఛాయ; సమున్నతాకారం. పరాకు సూచితమైనా ప్రసన్నవదనం.]

మహారాణి

ఏంచెప్పుమా! మామూలుగా షికారుకేగి వచ్చేవేళే దాటింది. ఆ సమాచారం నిజమేనా—ఏమో! అయినా - సిద్ధంగా.

[సోఫాప్రక్కనేగల మేజాపై అలంకారాలపరికరాలందికొని క్రింద పఱచిన రత్నకంబళంపై అద్దంవగ్గైరాలన్నీ చేర్చి, రాణీ స్వయంగానే పాదాలకి లత్తుక చక్కగా తీర్చిపెట్టుకుంటూంటుంది]

మహారాణి

అదిగో. అది చక్రవర్తి గుఱ్ఱపు డెక్కలధ్వని. అమ్మయ్యా! రాజకార్యనిమగ్నతా, ప్రేమికుల

నిత్యదర్శనమూ కాంక్షిత్వం — అం దుమా స్త్రీ—నాకే సిగ్గూ, నవ్వూ.

* * *

[తొందరగా లేచి అద్దాల కిటికీలోనుంచి, ప్రక్కగా, నిలబడి చూస్తుంది.

అయిదు నిముసాలల్లో, పచ్చటి ముఖాన్ని ముత్యపుచేయులైన చిరు చెమటబిందువుల నొత్తుకునే చేరు మాలుతో, రెండవవైపునుండి చక్రవర్తి పృథ్వీరాజు ప్రవేశం. గంభీర, శాంతవదనం. కొనలు దేలి పౌరుషముతోలు కాడు మీసం. వెడదవక్షం. ఉంగరాలుతిరిగిన జుత్తు, గిరజాలు. వెనుకకు విరిచికట్టిన పంచెకట్టూ, లాల్చీ, బిగించిన నడుము నుండి వ్రేలాడే కాశీకోక చివరలు కొద్దిగా పైకగపడుతూంటాయి. ఊదా మహారాష్ట్రి చెప్పులు లాంటి పాదరక్షలు. చీలమండలు కప్పిఉన్నవి; పైన తోలుపట్టీ ఉండదు.

అడుగుల చప్పుడులో ఉలికిపడిన సంయుక్తాదేవి వెనుకకు తిరుగుతుంది. బింబప్రతిబింబా లౌతారు.]

* * *

సంయుక్తాదేవి

[పెద్ద నిట్టూర్పులో] ఆఁహా! వచ్చారూ?

పృథ్వీరాజు

[సోఫాలో ఆసీనుడౌతాడు. సంయుక్తాదేవి, వీవనచేబూని విసరబోతుంది]

రాణీగా రేదో తదేకధ్యానంలో ......

సంయుక్తాదేవి

చీమలబారులా చేరేసైన్యం— అనుకున్నంతా——

పృథ్వీరాజు

చారులు రాజ్యలక్ష్మీనేత్రాలు నే ఢో క్రొత్త...

సంయుక్తాదేవి

పదిసార్లు పారిపోయి మళ్లానా? ఎక్కడిదీ క్రొత్తపౌరుషం?

పృథ్వీరాజు

మనలో వారి మంత్రాంగం—— [రాణీచేతగల వీవన అందు కొంటాడు.]

సంయుక్తాదేవి

అదెట్లా? భారతదేశంలో ఆ మొఱకు దేశస్థుణ్ణి కావాలనే దెవరు?

పృథ్వీరాజు

ఎవరేమిటి? ...మీ...ఎందుకులే...

సంయుక్తాదేవి

[ఏహ్యమైన కాతరభావంతో బొమలు ముడివైచి నోటిపై వ్రేలిడుకొని] ఏమన్నారూ. మానాన్నా? మానాన్న! నిజం! నిజము కాందే మీరంటారా? [రోషంతో, ఎఱ్ఱవారిన ముఖాన్ని చేతులుకప్పు కొని మరల్చుకొంటుంది]

పృథ్వీరాజు

తగని పనిఇది అని వ్రాసి చూస్తాను. నీవున్నూ...

సంయుక్తాదేవి

నాస్వయంవరాన్నించీ, నాజాడే అక్షిల్లేని తండ్రికి యీనాడు నే మ్మొకూతుర్నని కమ్మవ్రాస్తే గ గలో పారేస్తాడు. కడుపులో లేని కౌగలించుకుంటే వస్తుందా?

పౌరుషప్రధానులగు మీ ఓర్పుశిక్షింపులా?

పృథ్వీరాజు

నిన్నుచూసి, .. కాని... ఐ యుద్ధం తప్పదు.

[తెరలో రణదుందుభి మ్రో తుంది]

సంయుక్తాదేవి

అదిగో చక్రవర్తులరాక నక్షి పించే సైనికుల ఆహ్వానం. క్షి పత్ని, వీరవనిత అని అనిపించు గల భాగ్యం పట్టేటట్టుంది నాకు

పృథ్వీరాజు

నాథునిపై కూర్మి నారీమ లకు హాలాహలం కూడా అమృ తుల్యం ..నా పౌరుషబలాల వునకే రానిచ్చుట లేదు.

సంయుక్తాదేవి

అట్లుగాదు. తను అర్ధాంగి కదూ? [సిగ్గూ, జాలి]

పృథ్వీరాజు

నీమాట కాదనలేను... అం ధాగారానికి ..

సంయుక్తాదేవి

ధన్యాస్మి.

[పృథ్వీరాజు, సంయుక్తాదేవు రూపు, ఛాయలులా వెడలి తారు.]

[తెర]

౨
అంకము

*

౧-వ రంగం

—

లం:—స్థానేశ్వరంలో, పాలికల సు బయలున కొకప్రక్క.

మయం:—మధ్యాహ్నం. రెండు గంటలు.

[యెడమప్రక్కనుంచి సంరంభంతో సైన్యాధిపు దుస్తులలో ళ్ళచొక్కా, షరాయి, డాలు, త్తీ, పాదరక్షలు, శిరస్త్రాణం తో కుతుబుద్దీన్ ప్రవేశం.

ఆతనికి ఎదుటివైపునుండి పచ్చ సిల్కులాగు, మొఖమల్ చొక్కా, శిరస్త్రాణాది యుద్ధపరికరాలతో, నెఱసిన మీసంగల మహారాజా జయచంద్రుడు ప్రవేశం.]

కుతుబుద్దీన్

మహారాజా! మేమెంతగా పెనగా పృథ్వీరాజుకు లొక్కగానే న్నాం. గోరీ మొహమ్మద్ కోపం స్తున్నార్. ఏమీ తోచడం ద్.

జయచంద్రుడు

యుద్ధాలల్లో ఒక్కసారిగాను యొకరిని వరించటం అంటో ండదు. కష్టనష్టాలురానిదే కలసి ందు. నాచేతనైనసాయం చేస్తూ ఉన్నాను గోరీ మొహమ్మద్ వారు కోపపడటానికి కారణం... తెలియదు.

కుతుబుద్దీన్

[కోపం కనపడనీయకుండా మొగంమరల్చి, వంచుకొని] మహారాజ్! తమరు వేరుగా భావించారు. ఉపాయశీలురగు తాముండగా, మేమేకో తెలివితక్కువ పనులచే కాలయాపన సేస్తూన్నామని వారి ఊహ.

జయచంద్రుడు

[గర్వమందహాసంతో] గోరీ నా ప్రజ్ఞ యెఱుగక కాదు [కుతుబుద్దీన్ చెవిలో ఏదో గొణుగుతూంటాడు]

[తెఱలో]

[పృథ్వీరాజు గంభీరకంఠస్వరంలో, 'పాఱుబోతులారా! నిలువుడు]'

జయచంద్రుడు

చిచ్చరపిడుగులా అదిగో చక్రవర్తి యీదెసకే వస్తూన్నాడు.

కుతుబుద్దీన్

మొహమ్మద్ గోరీయా!

జయచంద్రుడు

ఓయి వెఱ్ఱి సైన్యాధిపా! కాదు. పృథ్వీరాజు, [తొందరగా] యుద్ధానికి సిద్ధపడుము.

*   *   *

[చక్రవర్తి పృథ్వీరాజు సర్వసైన్యాధిపవేషంతో ప్రవేశం. కవచ, శిరస్త్రాణాదికాలూ, పొడుగాటిబల్లెం, డాలూ, కత్తీ, ముఖాన్నికప్పి ఉక్కువల. పాదాలునిండిన గట్టిచెప్పులు.]

*   *   *

చక్రవర్తి

వెదుకదలచిన తీగ కాళ్ళకే చుట్టుకొంది. కావలసినవారిలో యిరువురు ఇచ్చటనే ఉన్నారు. [కత్తిఝళిపించి పైకుఱుకబోవును. జయచంద్ర, కుతుబుద్దీనులు ఒరలనుండి తీసిన కత్తుల విదళిస్తారు. కుతుబుద్దీన్ యీాలెపోటున పారిపోతాడు.]

చక్రవర్తి

మాతృదేశవిధ్వంసకా! సంయుక్త నీకూతురగుటయే, ఆకంఠము నీబొందెపై నిన్నాళ్లుంటకు కారణము. పాపం పండింది.

జయచంద్రుడు

ఓయీ,- ఛీ- ఓరీ – దొంగతనముగా ఆమె నెత్తుకుపోయిన నీవున్నూ, ఆమెయూకూడ బంధుత్వమర్యాదలు పాటించనక్కరలేదు. నీమొగము చూడకుండ చేయదలంచిన నాకే నీవెదురైతివి.

*   *   *

[జయచంద్రుడు కత్తివిసరును. పృథ్వీరాజు తప్పించుకొని, జయచంద్రుని పడవైచి, కంఠము త్తరింపబోతాడు.- విఱిచికట్టిన చీరతో, మెఱసే ఖడ్గంతో మహారాణీ సం

యుక్త ఇరువురిమధ్యకువచ్చి పడుతుంది. పృథ్వీరాజ జయచంద్రులు నివ్వెఱపడతారు]

* * *

చక్రవర్తి

సంయుక్తా...?

మహారాణి

[జనకుడైన జయచంద్రుని ఒక్కపరి జూచి ఒక కన్నీటిబిందువు విడిచి, భర్తవైపుతిరిగి శిరమువ్రాలుస్తుంది]

పృథ్వీరాజు

నీకై - ఈ ..ఛం... నీ జనకుని వదలివేస్తున్నా. [కత్తిదింపి - పక్కగా నిలబడతాడు]

జయచంద్రుడు

[లేచి, ఒడలు దులుపుకొని, నాలుగడుగులువైచి] (స్వగతం) హుం......ఆహా! వైరము, వైరము, అవమానం, బాధ, దహిస్తోంది, హుం. వీడు - వీడు కొట్టువాడునూ, ఆ పాతకి - పితృయాజ్ఞాతిరస్కారిణి - రక్షించునదియునా? వీనిని మట్టింపకుంటే జయచంద్రుణ్ణా ?

[నాలుగు అంగల్లో వెళ్ళిపోతాడు. పృథ్వీరాజూ, సంయుక్తాదేవీ ఒకరిచేతిలో ఒకరు చేయినిడుకొని పొలికలను బయలుదాటి, రెండవ వైపునుండి పోతారు]

[తెర]

*

౨-వ రంగం

స్థలం:—చక్రవర్తి శిబిరం.
సమయం:—అర్ధరాత్రి.

[పృథ్వీరాజచక్రవర్తి, తెల్లటి సోఫాలో అప్పుడే కునుకులో ఉంటాడు ఆతనిబాకు పక్కనే ఉంటుంది.

కుతుబుద్దీన్ జయచంద్రు లిరువురూ ముందునూ, సైనికవేసంలో గోరీమొహమ్మద్ యున్నూ ప్రవేశిస్తారు. వారి వెనుక భారతీయ వేషాల్లో యిరువురు మొహమ్మదీయసైనికు లుంటారు. పృథ్వీరాజుయొక్క రెండుకాళ్లున్నూ కుతుబుద్దీన్ గట్టిగా పట్టుకుంటాడు. కళ్లుతెఱచిన పృథ్వీరాజున కాతడొక్కడే కనిపిస్తాడు. మిగిలిన వాళ్లు తలవైపున ఉంటారు. చక్రవర్తి ఖడ్గం తీసివేయబడుతుంది.]

* * *

పృథ్వీరాజు

[లేవబోతూ]

ఓహో కుతుబుద్దీన్ సైన్యాధిపతులుగారూ! ఇదేమిటి! మీకొనర్చిన నేరంలేదు. మీపై మాకు అగ్రహంలేదు...రాజా జయచంద్రులు తెల్పినట్లు మీకు...

కుతుబుద్దీన్

తాము మా బందీలు.

పృథ్వీరాజు

ఆఁ! ఏమీ! సింహాన్ని గుహలోనే బట్టనెంచారేం ?

[కత్తివైపు చేయి వేయ తూంటే వెనుకనున్న జయచంద్రుడునూ, సైనికు లిరువురున్నూ నిని బంధిస్తారు]

[సైనికవేసంలో]

గోరీ

పృథ్వీరాజ్, నిన్నిప్పుడేం చేమో తెలియునా ?

పృథ్వీరాజు

నీవెవరు? ... కుతుబ్ న కలో...

కుతుబుద్దీను

మా పాశ్చాత్య రాజ్యనీతి సంఘ సౌఖ్యానికే ప్రాముఖ్య స్వంత అభిప్రాయం అంటూ డదు తెలియునా ?

గోరీ

[పై అంగరఖా తొలగించి]

నేనా ? చూడు !

పృథ్వీరాజు

నీవా! నీవు నాచేదొరికినప్పు నేనేమిచేసానో అదే ఒనర్చి పరివింపదలచావు.

గోరీ

అహ్హహ్హా. వెఱ్ఱి చక్రవర్తీ! నీ పౌరుష బలప్రధానుడవైనా రా నీతి సూత్రాలకంటె 'ధర్మం' నేదే మూలసూత్రం చేసుకున్నా

పృథ్వీరాజు

[విదళించుకోబోయి-]

కత్తి చేతికి ఇచ్చి నిలబడు.

గోరీ

అదే, ... శరణాంటే రతి స్తే ర్తి అనుకొన్నావు. ఔను నీకీర్తి లైసలా ప్రాకే ఉండొచ్చు. నీ ాద ఆధారపడిన దేశం, ప్రజా. ;ంతనితి, స్వంతప్రతిజ్ఞలూ. [కు ంబుద్దీకా వైపు తిరిగి] సఫాయ్.

* * *

[మహాకాళివలె వెజ్జని చింత ప్పల్లాంటి నేత్రాలు. విఱిచికట్టిన రనిండాగల రక్తపు మరకలతో, ాలూ, కత్తీతో, వేనలి వీడుతోం ం మహారాణీ సంయుక్తాదేవి మ శసంరంభంలోవచ్చి, పృథ్వీరాజు దిమిపట్టిన సైనికుల నిరువురనూ ిగవేస్తుంది. బలమైన దెబ్బలచే ాలుతూ, తూలుతూ కుతుబుద్దీకా గోరీలు తెరలోకంటా పోతారు. సైనికదుస్తులలోనున్న జయచం ద్రుణ్ణి పొడుపబోయి విదానించి ..]

* * *

సంయుక్తాదేవి

హా నాన్నా ! నీవా ! నీవా. [ఛటాలున పృథ్వీరాజకళేబరంపై వ్రాలుతుంది. జయచంద్రుడు పృథ్వీరాజు కదలుతూన్నట్టే గమనించి ఓ అడుగు వెనకకువేస్తాడు. అయి దునిమునాలలో, తెప్పిరిల్లుతుంది సంయుక్తాదేవి.]

సంయుక్తాదేవి

తండ్రీ. పరాయివానికి బానసై దేశనేతను—అల్లుని—చంపించావు; కాదు చంపావు. నీకళ్లు చల్లగా యిదిగో, సంయుక్త పతిసంయుక్తగాని, విడిగా కాదు.

భారతరాజ్యలక్ష్మి కీనాడే నీ బోటివారిచే తిలాంజలులు గంగా యమునాప్రవాహాలవుతున్నాయి.

* * *

[కత్తి గుండెలలో బలముగా దింపుకొంటుంది. పృథ్వీరాజనేత్ర అస్తమితభానుకిరణాలల్లో, సంయుక్తాదేవి ప్రేమాశాజ్యోతి మసకబారి క్రుంకిపోతుంది.

కత్తిని అచ్చటనే పాఱవైచి, జుత్తు పీక్కుని, ఉడుపుల చింపుకుంటూ, పిచ్చిగంతులు వేస్తూ, గుడ్లు మిటకరిస్తూ జయచంద్రుడు ప్రదక్షిణంగా, పఱుగులేస్తూ పోతాడు.

ఉదయసంధ్య:]

[ముగువు తెఱ]

వలపుకులుకు పిచ్చిని ఎత్తింపనూకలదు, పిచ్చిని కుదర్చనూ కలదు.

కులుకుకూడా మందే

ఎవరైనా పురుషుడు ఒక స్త్రీవైపు తదేకదీక్షతో చూచినా; ఆమెను గూర్చి ముచ్చటించినా; ఆమెను ఆకర్షించుటకు దగ్గినా, నవ్వినా......

రచయిత:

వి. విశ్వనాధము, బి.ఏ.

సరదాగా ఆడవాళ్ళతో సరసాలాడటం ఆరోగ్యప్రదమనే విషయం ఇప్పుడు ఆరోగ్యశాస్త్రవేత్తల అంగీకారాన్ని పడసింది.

కాని సరసాలాడడం ప్రమాదకరమైన కార్యం. ఒకస్త్రీతో ఇంకోపురుషుడు ఎవడైనా కులుకుతూ కబుర్లుచెబితే లోకులు కాకుల్లా కూస్తారు. అంతేకాదు. ఆ సరసాలు విరసాలవుతాయి. కూనీలు, ఆత్మహత్యలు, విడాకులు పుచ్చుకోడాలుకూడా తటస్థించుతాయి. తుదకు సరసాలు ఒక్కొక్కప్పుడు పురుషుణ్ణి మదపిచ్చగానిగా తయారుచేసి వెఱ్ఱి ఎత్తిస్తాయి. అలాంటి వెఱ్ఱివాళ్ళను చూచి ఎవరు ఆశ్చర్యపడరు?

కాని మహా నిషాలైన నవపాషాణము, చింతామణి మొదలైన మందులు ఉపయోగించినట్లు యీ వలపుకూడా ముక్తసరిగా ఉపయోగిస్తే పిచ్చిని కుదురుస్తుందని తెలుసుకొనుటకు విచిత్రంగానే వుండవచ్చు.

అయితే యీవలపు మందుగా ఎవరు ఉపయోగించారని మీరు అడుగవచ్చు. ఆప్రశ్నకు సమాధానంగా డాక్టరు లెజలీ బి. హామన్ అను మహాశయుడు అమెరికా మెడికల్ సంఘమువారికి ఒక ఉదాహరణ యిచ్చాడు. అది ఇక్కడ వివరిస్తాను. వినండి.

ఒక గొప్పడాక్టరు శస్త్రచికిత్సలో పేరు ప్రఖ్యాతులు గణించాడు, వైద్యశిఖామణి అని బిరుదము పొందాడు. కాలవశమున ఆ ఉచ్చదశలోవున్న సమయమునందే అతని మనోబలము భగ్నమై పోయింది.

అతని శక్తి విచ్ఛిన్నమౌటకు ప్రథమ
లక్షణం తీక్షణంగా ఏకాగ్రత
ఆలోచింపగల శక్తి నశించు
రోగవివరమును తెలుసుకొనుట
ఏకాగ్రత, విమర్శ అవసరంకద
మనోబలం తగ్గడంతోటే దేహా
ర్థ్యం క్షీణించింది. బలహీనతవ
నిద్రాదేవి అతనిని విడిచిపెట్టిం
వెంటనే అతడు జీవితవిషయాల
గూర్చిఆలోచించడం మానేశా
అనవసరవిషయాలలో నిమగ
డయ్యేవాడు. ఈలా ఒక ఏణ్ణ
గడిచేసరికి అతడు ఎందుకూ ప
రాని స్థితికి చేరాడు. ప్రమా
వస్థలో పడ్డాడు.

కాని ఏమూలనో కొంత ప
ర్వజన్మ సుకృతంవుంది. చికిత్స
రకు ఒక వైద్యుని ఆశ్రయించ
డు. ఆవైద్యుడు రోగి మనోవృత్తి
నాడీస్థితి బాగా అవగాహన చే
యగలవాడు. అందుచేత యీరో
స్థితి సులువుగా కనిపెట్టాడు. అ
రూ ఆడాక్టరు మితిమీరిన ప
చేసి అలసిపోయాడన్నారు. అ
సత్యదూరము కాకపోవచ్చు. కా
అతని దురవస్థకు అదే కారణమై
వుండనవసరంలేదు. సాధారణ
గా ప్రజలు ఎక్కువగాపనిచేయు
వల్ల చితికిపోవచ్చు. కాని సర్వసా
ధారణంగా అపజయం కలిగి
గాని అట్టి దురవస్థ రాదు.

కాగా డాక్టర్ హామన్ త
రోగియొక్క నిజస్థితి కనుక్కు
న్నారు. ఆరోగి తన ఆత్మక

ూలా చెప్పుకున్నాడు. చిన్నతనం ో నేను ప్రేమకొద్దీ —నాబంధువులను తిరస్కరించికూడా— ఒకపిల్లను వివాహమాడాను. నా బంధువులందరూ 'ఒరే, మోహం కొద్దీ చేసుకుంటున్నావు తరువాత అనుభవిస్తావు సుమా' అంటూ ది నాకుతగినపిల్ల కాదని ఘోషించారు.

బంధువులు చెప్పింది అక్షరాలా సత్యమైంది. ఆనూతనదాంపత్యం సౌఖ్యప్రదంగా వుండటానికి బదులు యీదురోగోడామంటూ తయారైంది. పెళ్ళి అయింతరువాత ఆపిల్ల సోమరిపోతు అయింది. తన అందం తన సొగసూ చూసుకుంటూ పనిపాటలుమాని ఆటపాటలలో మునిగిపోయింది. అస్తమానూ పేకాటతో కాలంగడిపేది. ఏమన్నా అంటే వెకిలినవ్వు ఒకటి నవ్వేసేది. నా మనస్సు విరిగిపోయింది.

ఈకథంతా విని డాక్టర్ హాసన్ యీ జబ్బుకి కారణం వలచి వలపించుకోలేక పోవడమే అని తెలుసుకున్నాడు. కాగా వానికి తగినమందు యిచ్చాడు. ఆమందేమంటే కొత్త స్త్రీలతో సరసాలాడనివ్వటమే.

డాక్టర్ ఆశస్త్రవైద్యుని ఒక నూతనస్త్రీతో కులాసాగా సరసాలాడుకోమని చెప్పాడు. అతడు అట్లేచేసి రోగవిముక్తుడు అయ్యాడు.

అందుతో మొద్దుబారిన అతని నరాలు యీవినోదకరమైన, విలాసకరమైన సరసాలాపములతో నూతనచైతన్యమును పొందినవి. కాగా అతనిలో కొత్తవెలుగు వెలిగినది.

వలచి వలపించుకొనుటచేతనే అతనిరోగం పూర్తిగా కుదిరింది.

ఈలాంటి సంఘటన యింకోటుంది. వినండి.

ఒక నడివయస్కుడు గొప్ప మేధావంతుడు. అతడు వర్తకం చేస్తున్నాడు. కాని ఒకసారి హటాత్తుగా అతనికి అన్నంపై హితి

[౫౪౩-వ పేజీ చూడుము.

ఐదువందల యేండ్లనాటి తామరగింజలు ఇపుడు మొలకలెత్తించారు

పద్మబీజాల ఆయుర్దాయం

మనిషి ఆయుర్దాయంకంటె పద్మబీజాల ఆయుర్దాయం
విశేషమైందిగా శాస్త్రజ్ఞులు నిరూపిస్తూవున్నారు

రచయిత :

కస్తూరి రాజమాణిక్యం, బి.ఏ.

300 మొదలు 500 సంవత్స రాల పూర్వకాలపువిగా పరిగణింప బడిన అతి ప్రాచీన ముతైన పద్మబీజాలు ఈమధ్యను 'షికాగో' నగరంలోని 'నాచురల్ హిస్టరీ ఫీల్డు మ్యూజియం'లో అంకురో దయమును చెందాయి. మనము నిశ్చయి పగలిగినంతలో, ప్రపంచ మునందలి ఆలసింపబడిన బీజాంకు రోదయమునికల్లా ఇదే అత్యంత విస్తారితమైన కాలపరిమితిని ప్రద ర్శిస్తోవున్నదని అమెరికాలోని సుప్ర సిద్ధ వృక్షశాస్త్ర ప్రవీణుడగు డాక్టరు బి. యి. డాల్‌గ్రెన్ చెపుతున్నాడు. ఈజిప్టు దేశంలోని 'పిరమిడ్ల' నుండి ఎత్తబడిన గోధుమలు మొలకలెత్తినవని తరచుగా చెప్పబడు కధనము నేడు తప్పుఅని బాగుగా వెల్లడి అయినది,—ఏమంటే, ఆసందర్భంలోని జీవబీజాంకురము ఆ ఈజిప్టుదేశపు గోధుమలు రవాణాచేయుటలో చుట్ట బడిన గోధుమగడ్డిలో మిగిలివుండిన గింజలనుండి మొలిచినదని కనుగొనబడింది.

పైన మొలకెత్తినవని చెప్పబడిన పద్మబీజాలు దక్షిణ మంచూరియాలోపైన మట్టి తెఅచే అనేక శతాబ్దాలనుండి కప్పపడిన ఒకానొక నాముగుంటనుండి వచ్చివున్నాయి. అవి పుట్టినప్రదేశం 'పోర్టు ఆర్థర్' నుండి రెండుగంటల ప్రయాణంలోవుంది. మొదలు యీ విత్తనాలు ప్రకృతిచేత వుత్పత్తి చేయబడినప్పుడు అక్కడ సుమారు రెండు చతురపుమైళ్ళ వైశాల్యంకలిగి, నేడు 'ఆసియా'లో సాధారణంగా కనబడే జాతితోసమానమైన ఎఱ్ఱతామర పువ్వులతో నిండివుండే వొక చిన్న సరస్సువుండేది.

ఆధారములు ఈసరస్సు 160 మొదలు 250 సంవత్సరముల మధ్యను ఎండిపోయివున్నట్లుగా బుజువుచేయుచున్నాయి. గాలిచే ఎ... రగొట్టబడిన మట్టి క్రమముగా ... ప్రదేశాన్ని ఆవరించింది; దానిపై... చెట్లు మొదలగు ఇతర భూసంబ... ధమైన "మొక్కా, మొటికా... బయలుదేర నారంభించాయి. ... గుంట పల్లెములో ఇప్పుడు పె... బూరుగు, 'విల్లో', తవిసి, చెట్... నూ వున్నాయి. అందులోని వొ... బూరుగుచెట్టు 4 అడుగులవర... చుట్టుకొలత కలిగిందై వుంది; కొ... బడిన చెట్లపై అధమం 120 సా... వత్సరిక వలయాలైనా కనబ... తున్నాయి. ఇట్టి యీచెట్ల వ... స్సులు, యీచెట్లు పెరిగే భూప్ర... శముక్రింద వేలకొలదిగా త్ర... తీయబడిన పద్మబీజాల కనీస... వయస్సును నిర్ధారించుటకు తో... పడుతున్నాయి. ఈవిత్తనాల... కలిగివున్న క్రింది పొరయే వొ... ప్పుడు సరస్సుయొక్క అడుగుభా... మైన నాముగుంటగా వున్నది.

ఈవిత్తనాలు చిన్నవలుప... బూడిదరంగూ కలిసిన సిందూ... వృక్షపుకాయలవలె వున్నాయి... వాని పైచర్మము గాజువలె గ... గావుండి, మిక్కిలి మెఱుగును క... గివుంటుంది. ఈపైచర్మములల... నున్న జీవపిండములను శతాబ్ద... లైనను గూడ వాయువులనుం... నీటియొక్క మార్పులనుండి, ... ణవాయు ప్రాప్తియొక్క మార... లనుండి, సంరక్షించగలిగినంత

ర్భ్యాలుగా వున్నాయి. ఈవిధముగా ఈవిత్తనాలు శిలాస్వరూపాలుగా బిఱుసెక్కిపోక, సజీవస్థితిలో పదిలపడ్డాయి.

ఈవిత్తనాలనుండి బీజాంకురాలు కలిగించుటకు మొదట అవి గంధకితామ్లద్రావకములో ముంచెత్తించబడ్డాయి ; ఆతరువాత, వొకవారము రోజులలోపుగా మొలకలు పొటమరించాయి, ఆమ్లద్రావకంతో పరిప్లుతం చెయ్యబడక, అనేక మాసాలనుండీ నీళ్ళలో వుంచబడిన మరికొన్ని విత్తనాలు, నేటికి విశేషంగా ఉబుకుటను మాత్రమే ప్రదర్శిస్తున్నాయి.

అమెరికాదేశపు తామరపువ్వులు వానిజీవనశక్తిని చాలాకాలం నిలుపుకోగలవని తెలిసికొనుటకుకుతూహలము కలిగిస్తుంది. 30, 40 పండ్లతరువాత వానిని మొలకెత్తించుట వొక అసాధారణ విషయంకదు.

ప్రాచ్యఖండాలకి చెందిన పద్మం దీనికంటె మాత్రమేకాక, ఈజిప్టుదేశపు పద్మమని పిలువబడే జాతికంటె కూడ భిన్నమైనది; ఈజిప్టుపద్మం తేలుతున్న ఆకులుకలిగిన వొక కలువజాతికి (Nymphea) చెందినది. లేతిమెఱుపుకలిగిన ప్రాచ్యపద్మంయొక్క పెద్దవైన దళములు ఉత్తర అమెరికాయందలి పసుపుపచ్చ తామరవలె, నీటిమట్టమునుండి పొడుగైన కాడలమీద బాగుగా పైకిలేస్తాయి.

ఈజాతి ప్రత్యేకంగా మొక్కలు జాగ్రత్తపెట్టే ఆలయాల్లో తప్ప, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కనబడదు. అయినా, అది 'మిసిసిపీ' లోయలో పెక్కుతావులయందు ఆటవికంగా కనబడుతోవున్నట్టియు, ఉత్తర 'అట్లాంటిక్' రాష్ట్రములలోకూడ వున్నట్లు తెలియవచ్చుచున్నట్టియునైన ఉత్తర అమెరికాయందలి పసుపు పచ్చని తామరకు సంబంధించివున్నది.

భూమిలో దళమైన వేరు మొత్తములనుతన్ని, రెండవ, లేక మూడవ సంవత్సరం చొరబడినదాకా, తామరతీగలు పువ్వులు కాని, పండ్లుకాని కాయవు. అమెరికాలో 'బీజాంకురోదయంలో ఆధునికయుగంయొక్క అద్భుతం' అని పేర్కొనబడిన యీ ప్రస్తుత బీజాంకురం 'ఫీల్డుమ్యూజియం' నుండి యింకనూ ఎక్కువ శ్రద్ధ తీసికొనబడే నిమిత్తం ఈమధ్య 'కార్‌ఫీల్డ్ పార్క్ కన్సెర్వేటరీ'కి పంపించబడింది.

తిరస్కారిణీకిరణం వస్తువుల్ని, ప్రాణుల్ని ప్రేక్షకులకళ్లకు కనిపించనీయదు

మాయ కిరణం

ఇంద్రాది దేవతలు నలుడికి ఉపదేశించిన తిరస్కారిణీ విద్య ఈ నాడు తిరిగి కనుగొనబడింది.

రచయిత:

జుత్తిగ శ్రీరామమూర్తి, బి. యే.

ఇంద్రాది దేవతలు నలున్ని దమయంతివద్దకు రాయబారిగా పంపినపుడు అతనికి తిరస్కారిణీ విద్యను ఉపదేశించారని శృంగార నైషధంలో వుంది.

తిరస్కారిణీవిద్య అంటే ఏమిటి, అది ఎల్లాంటిది అనే జిజ్ఞాస కలగడం సహజం. తిరస్కారిణీ విద్యను అవలంబించినవారు ఆవిద్య యొక్క సామర్థ్యంచేత ఇతరుల కంట పడకుండా అదృశ్యులై ఇతరుల ఆకారచేష్టలు అవలోకిస్తూ ఇష్టమువచ్చిన స్థలానికి వెళ్ళగలుగుతారు–

అది ఎంతటి గొప్పవిద్య! పరకాయప్రవేశాదులతోపాటు ఇదిన్నీ గొప్పవిద్యయే. కాని ఈగొప్ప విద్యలన్నీ ఇపుడు మన భారతదేశాన్ని వదలిపోయాయి.

ఇతర దేశస్థులు, ఇతర దేశపు శాస్త్రజ్ఞులు ఈవిద్యల్ని శాస్త్రరీత్యా సత్యంచేసి, ఇపుడు లోకానికి చూపిస్తూ లోకంవారి మెప్పను పొందుతూవున్నారు.

హంగేరీదేశంలో ఒక శాస్త్రవేత్త ఇటీవల 'తిరస్కారిణీకిరణం' అనేదానిని కనుక్కున్నాడు. అయితే ఆ తిరస్కారిణీకిరణాన్ని సూటిగా ఇట్టిది, అట్టిదిఅని వివరించి చెప్పడం కష్టం.

ఆ కిరణాన్ని కనుగొన్న ప్రఖ్యాత శాస్త్రవేత్తపేరు జోహాన్ కళ్లాయి. ఆకిరణంలో ప్రధాన వస్తువు విద్యుచ్ఛక్తి. ఆకిరణం యొక్క ఉపయోగం ఏమిటంటే దానిసాయంతో ఒక వస్తువును కాని, ఒకప్రాణినికాని ప్రేక్షకుల కళ్ళకు కనిపించకుండా చేసివేయగలగడం.

ఇప్పుడు ఆకిరణం 36 చతురపు అంగుళాల ప్రదేశాన్ని మాత్రం ఆవరించేపాటి సామర్థ్యాన్ని కలిగివుంది. మరికొంత పరిశోధ తో ఆశాస్త్రవేత్త ఆకిరణం విశాలప్రదేశాన్ని ఆవరించేపాటి శక్తి కలదిగా చేయడానికి ఆశిస్తున్నా డు. అతని ఆశయం నెరవేరిందంటే విధులికి వీధుల్ని, ఊళ్ళకుఊళ్ళను కనిపించకుండాచేసివేయవచ్చు.

అయితే ఇట్లా కనిపించకుండ చేసివేయడంవల్ల ఏమిటి ఉపయోగమని ప్రశ్నింపవచ్చు. ఇపుడు విమానములదాడి భయం ఒకటి విస్తరించివుంది. విమానములదాడి వస్తుందని తెలియడంతోటే ఒక పెద్దనగరంమీద ఈతిరస్కారిణీకిరణాన్ని ప్రయోగిస్తేమంటే ఆనగరం అంతతో అదృశ్యమై విమానంలోవారి విలోకనాలకి అందదు. ఇక అప్పుడు వారు ఆపట్టణం పొల్లిపట్టి దానిమీద బాంబులు ఎట్లా వేయగలుగుతారు?

ఈతిరస్కారణీవిద్యలో వున్న విశేషమేమిటంటే దాని ప్రయోగంవల్ల మాయమైన మనిషిని ఇతరులు చూడలేరు. ఇతరులను మాత్రం ఆమనిషి చూడగలడు.

మనం దేనిని అయితే అదృశ్యంచేద్దామనుకుంటామో దానిమీద ఆకిరణాన్ని ప్రసరింపచేయాలి. ఆకిరణప్రసరం అయినతోడనే ఆవస్తువుకాని, ఆ ప్రాణి

[౫౮౦-పేజీ చూడుము.

సపోటా . అనాస

సపోటా అత్యంత మధురమైన పండ్లలో ముఖ్యమైనది. ఆరోగ్యాన్నీ, బలాన్నీ, చేకూర్చే విటమినులీ పండులో వున్నాయి. వీనిని రుచిమరిగినవారు మరి మానలేరు.

సపోటా పగడచెట్టు జాతికి చెందినది. దీనిపూవులు పగడ పూవులవలె నుండును. సర్వకాల సర్వావస్థలయందును కలకల లాడుచూ కనులపండువు సేయు ఈచెట్టు గుబురుగ వ్యాపించి గుజ్జుగా పెరుగును.

గరువు నేలలో యీచెట్టు మురువుగానూ ముచ్చటగానూ, పెరుగుతుంది. విరివిగానూ, వినోదముగానూ, వ్యాపిస్తుంది. అన్ని నేలలకంటేనూ, ఆనేలే దీనికుత్తమమైనది. అందులో కొంచెము యెర్రచెక్క నేలైతే మరింత వుత్తమంగానూ, వుపయోగకరంగానూ వుంటుంది.

చెట్లు గజమున్నర గుంతతీసి, అర్థానికిపైగా వండుమన్ను, మురిగిపోయిన యెరువూ వేసి ముంగారి కాలములో నాటిన మంచిది. ఒకచెట్టుకు ఇంకొక చెట్టు పదిగజాల యెడముండవలెను. పన్నెండు గజాలు గనుక వుంటే మరింత మంచిది. ముంగారిలో తీరికలేకపోతే, సెప్టెంబరులో గాని, డిశంబరులోగాని, నాటవచ్చును.

అంట్లనుగాని, విత్తులనుగాని నాటవచ్చును. సపోటా కాయలో సీతాఫలపు విత్తులవంటి రెండు విత్తులు ప్రతి పండులోనూ వుండును. అంట్లయినా పరవాలేదు. అంట్లయితే మూడేండ్లకు, విత్తులైతే అయిదేండ్లకు కాపునకు వస్తాయి.

మణి

సపోటాలో ముఖ్యమైన రకాలు రెండు. తక్కినవంతగా గణింపదగినవి గావు. ఒకరకమువి కోడిగ్రుడ్డు ఆకారముతో కోలగా వుంటాయి. రెండోవి వెలక్కాయవలె గుండ్రంగా వుంటాయి. కొంచెము విస్తారంగా కానేదానికైతేనేమి, అత్యంత మధురంగా వుండడానికైతేనేమి, కోలకాయలజాతే మంచిది. గుండుకాయలు రకమంత మంచిదిగాదు. అయితే నీళ్ళకు యిది దానికంటే యెక్కువకాల మోర్చుకోగలదు.

అసలు సపోటా జాతియే ఇతర ...రంజి, అంజూరవలెగాక తక్కువ నీటితో జీవించగలదు. ఫలకాలములో మట్టుకు వీటికి యెంత యెక్కువగా నీరుంటే అంతమంచిది. ఎండాకాలములో గూడ నీరు విడువకుండా కట్టడ మవసరము. తక్కినప్పుడో అంతగా కట్టవలసిన అవశ్యకత లేదు.

అంజూరా తరువాత వెలగపండ్లు సపోటాలు అన్నిదేశాల్లోనూ, అధికాధికాలు. దీన్నిరుచి మరిగినందువల్లా, దీనికి మంచి గిరాకీ వుండడాని కనుమానము లేదు. సంవత్సరములో ఒక్కొక్క చెట్టు కనీసము అయిదురూపాయల వెలగ పండ్లను కాస్తుందిగనుక, యెకరాలో ఇన్నూరుచెట్లు వేసినా యెకరమ్మీద వెయ్యిరూపాయల పంటను తీయవచ్చును. ఇతర అన్నిచెట్లకంటేనూ, ఖర్చు తక్కువ గనుక, ఫలసాయములో రె

ంల

క్కువ మిగులుంటుంది. మామిడి చెట్ల కంటే గూడ సులభంగా యీ చెట్లను అభివృద్ధి చెయ్యవచ్చును.

అన్నిటికంటే పశువుల యెరువే యీ చెట్లకు మంచిదనిపిస్తుంది. అందులో ముగిగిన యెరువైతే మరింత మెరుగు. ఇంచుమించుగా, అన్నికాలాల్లోనూ, చెట్టు పూతా పిందెలతోనూ, కాయ, పండ్లతోనూ, వుంటుంది. సంవత్సరాది ప్రాంత్యాల్లో విశేషంగా కాస్తుంది.

ఖర్చుతక్కువ, ఫలమెక్కువగనుక గరువునేలలూ, యెర్రచెక్కనేలలూ, విస్తారంగావున్న రాయలసీమ రైతులు, యీ సపోటా తోటను విరివిగా పెంచడానికి అవకాశా లున్నవి. భావులక్రిందా, యేతాలక్రిందా, వుండేభూముల్లోనే గాకుండా యీ తోటల్ని పెట్టించి, నీళ్ళుపోయించి గూడా లాభాన్ని పొందవచ్చును.

మొత్తంమ్మీద సపోటా రైతుకు అన్నివిధాలా తగిన చెట్టు. దీనినాట్టే రోగాలూ, చీడలూ బాధించవు.

అనాస సపోటాకంటేగూడా లాభప్రదమయినది. కొండపరిసరాల నేలలూ, యిసుకపొర నేలలూ, గరువు నేలలూ, బంకజముడు నేలలూ దీనికి చాలాశ్రేష్టమైనవి.

అనాసపండు పత్యకారి. గొంతో ఆరోగ్యమైనది.

వర్షాకాలములో అంట్లు నాటవలెను. అంట్లు నాటడానికిముందు భూమిని మృదువుగాదున్ని సాపుచేసి మూరెడుదూరాని కొకటి వంతున గుంతలు తీయవలెను, గుండగూడ మూరెడు లోతుంటే చాలును. గుంతల్లో పశువుల యెరువుగాని, ఆముదప్పిండిగాని వేసి ఒకతెర యెర్రమన్ను వేసి అంట్లు వేయవలెను.

అనాస అంట్లనగా, అనాసపండు క్రిందభాగములో వుండే పదిపన్నెండు పిలకలన్నమాట. ఆపిలకల నన్నిటి నొకచోట నారుగాపోసి రెండు నెలల తర్వాత గుంతలో నొకటొకటి వేయవలెను,

కొంచము చెమ్మనేలైతే వారాని కొకసారి, వరవడి నేలైతే వారానికి రెండుసార్లూ తడికట్టడం మంచిది. నీరు మరీయెక్కువ గాకుండానూ, తక్కువగాకుండానూ, అళితిగా కట్టడం మంచిది.

అనాస తోటక్కూడా సపోటాకు వలెనే వ్యాధు లంతగారావు. చీడ మొదలయినవాటి బాధ అంతగా వుండదు. యెకరానికి ఇరవై వేల అనాసపండ్లను పండించవచ్చును గనుక దాదాపు ఆరు వందల రూపాయలను పైవనే పండ్లమీద రా బడివచ్చును.

అనాస, పండ్లకు మాత్రమే గాక, నారకుగూడ ప్రసిద్ధికెందినది. అసలు పండ్లకంటే నారలోనే యెక్కువ రాబడివస్తుంది. యెకరములో నూరుమణుగుల వరకూ నారవస్తుంది గనుకనూ, మణుగు పదిరూపాయలకు తక్కువ అమ్మదు గనుకనూ, అనాసవారవల్ల యకరానికి వెయ్యిరూపాయలు రాబడివస్తుంది.

—విజయవాణి.

మాయకిరణం

[౫౪౭-వ పేజీ తరువాయి.]

ని అద్దంలా ట్రాన్సుపేరెంటు అ తుంది. క్రమంగా దానిరూపు గాసిపోతుంది. చివరికి దాని రూ మనకి ఏమీ కనిపించదు. కాని దృశ్యమైన ఆవస్తువుకాని, ఆ ాణికాని అక్కడే వుంటుంది.

ఈతిరస్కరిణీకిరణాన్ని కను న్న కళ్లాయి గత ఐరోపామహా సంగ్రామకాలంలో హంగేరియా రాజ్యపుసేనలో ఆశ్వికదళాధికారు లో ఒకడై వుండెను. ఆశాస్త్ర త్త ఇపుడు తాను కనుగొన్న రస్కరిణీకిరణాన్ని ఫ్రెంచి రాజధానీనగరమైన ప్యారిస్‌లో రెండేళ్ళక్రితం జరిగిన ప్రదర్శనంలో ప్రదర్శించివున్నాడు. అమెరికాసంయుక్త రాష్ట్రాల రాజధానీ నగరమైన న్యూయార్కు నగరంలో జరిగే ప్రపంచప్రదర్శనంలో చూప తలచివున్నాడు.

ఈ తిరస్కరిణీకిరణంయొక్క సామర్థ్యాన్ని అతని లేబరేటరీలో ఒకసారి కొందరికి చూపివున్నాడు. దానిని చూచివచ్చిన ఆసామీ ఇట్లా వర్ణిస్తున్నాడు.

"తెరఎత్తడంతోటే మాకు ఒకవేదిక కనిపించింది. వేదికమీద ఒకమేజాబల్ల. మేజాబల్లమీద ఒక గాజుకూజా. ఆకూజామూతి మీద ఎర్రటి కాగితపుపూవులు.

శాస్త్రవేత్త కళ్లాయి ఒకకుర్చీ మీద కూర్చున్నాడు. అతనికి చేరువను ఒక స్విచ్ బోర్డు (మీటు పలక) వుంది. ఆబోర్డు అంతా లీవర్లతో, బొత్తాలతో నిండివుంది.

శాస్త్రవేత్త కళ్లాయి తిరస్కరిణీకిరణపు తీక్ష్ణతను క్రమంగా హెచ్చిస్తూ ముందు పువ్వుల్నీ, తరువాత కూజాను, ఆపిమ్మట మేజాను అదృశ్యమయ్యేటట్లు చేస్తానని చెప్పాడు.

అతడు చెప్పినట్లుగా అతడు చేస్తూవుండగా నేను నోరు తెరుచుకుని నివ్వెరపోయి చూస్తూ వున్నాను. చూస్తూవుండగానే పూవులు మసకవారి క్రమంగా చూపులకు అందకుండా మాయమయ్యాయి.

మిగిలినవానిని మాయంచేయకపూర్వం ఆపువ్వుల్ని ముందు నాకోసారి మళ్ళీ చూపించమని కోరాడు. అప్పుడు కళ్లాయి శాస్త్రవేత్త ఒకమీట నొక్కాడు. క్రమంగా పుష్పాలు తిరిగి దృశ్యమానం కావడానికి ప్రారంభం అయాయి. నాకు ఇదియంతా కేవలం గారిడీ అనిపించింది.

తిరిగి అతడు కిరణాన్ని ప్రయోగించి ముందు పువ్వుల్ని, తరవాత కూజాని, ఆ పిమ్మట మేజానీ అదృశ్యం చేశాడు. తిరిగి రప్పించాడు.

కళ్లారా చూసిన విషయాన్ని ఎట్లా నమ్మకుండా వుండగలం? ఐనా నాతోకూడా వున్నవారిలో కొందరు ఈదృశ్యాన్ని నమ్మినట్లు గాకనిపించలేదు. శాస్త్రవేత్త ఇది చూచి 'మీవస్తువు ఏదేనా ఇవ్వండి. దానిని అదృశ్యంచేసి తిరిగి రప్పిస్తాను' అన్నాడు.

అప్పుడు నేను ఒకవస్తువు అతని చేతికి ఇచ్చాను. అతడు దానిని అతిసులభంగా అదృశ్యం చేశాడు. తిరిగి చూపులకు అందేటట్లు రప్పించాడు. దానిని చేతితో పట్టుకుని చూస్తునుగదా అది ఎప్పటిరీతిగానే వుంది. అదృశ్యం ఐనస్థితిలో దానిలో ఎట్టి మార్పు కాని రాలేదు.

అప్పుడు నాకు దీనివిషయమై ఇంకా కుతూహలం కలిగింది. 'మేజాను అంతా నల్లగుడ్డతో కప్పివేస్తాను. ఆనల్లగుడ్డను ఒక్క దానినీ అదృశ్యంచేసి మేజా కనిపించేటట్లు చేయగలవా' అని ఆ శాస్త్రవేత్తను అడిగాను. నిరభ్యంతరంగా చేస్తానని శాస్త్రవేత్త చెప్పాడు. స్విచ్ బోర్డుమీద బొత్తాలుమాత్రం నొక్కుతూ మేజాకు ముసుగుగా వేసిన గుడ్డను అదృశ్యంచేసి మేజా మాకు బాగా కనిపించేటట్లు చేశాడు.

ఆతరవాత అక్కడ వేళ్లాడుతూవున్న ఒకసీసాకు అడ్డుగా ఒక బాలికను నిలపెట్టి ఆబాలిక బొడ్డుపై భాగాన్ని, కంఠానికి కిందిభాగాన్ని అదృశ్యంచేసి ఆసీసా మాకు కనిపించేటట్లు చేశాడు.

నాతోవచ్చిన ఒక ఆసామీకి అప్పటికీ ఆకిరణం విషయంలో నమ్మకంతోచక అక్కడవున్న వస్తువులను అన్నిటినీ పరీక్షించనీయవలసిందిగా ఆశాస్త్రవేత్తను కోరాడు. దానిమీద ఆశాస్త్రవేత్త 'ఇందులో ఆయిమాయి గారిడీ ఏమీలేదు, అంతేకాదు రహస్యం కూడా ఏమీలేదు. మీఇష్టంవచ్చినట్లు ఈగదిలో వస్తువులన్నీ పరీక్షించుకోండి' అని చెప్పాడు.

అప్పుడు నేనూ, నాతోవచ్చిన మరికొందరూ గది అంతా గాలించాము. అనుమానించతగింది మాకు ఏమీ కనిపించలేదు.

అప్పుడు ఆశాస్త్రవేత్త నూ
ఎవరైనా ఒకరువచ్చి స్వయం
ఆ తిరస్కరిణీకిరణంయొక్క
సర్థ్యాన్ని పరీక్షించడానికి ఒప్పు
టారా అని అడిగాడు కసాయి
లకు పోయే గొఱ్ఱెలాగున భయ
ంతూ నేనేఅందుకు సిద్ధపడ్డాను.
త్యుకిరణ ప్రసారంచేత పరమ
ంచిన అనేకుల కథలు నాకు అ
ము జ్ఞాపకంవచ్చి మరింత భయ
ాను. అయినా తెగించాను. పరి
శోధనకు వొప్పుకున్నాను.

నేను చూస్తూనే వున్నాను. నాతోవచ్చినవారు కళ్లు తెరచి, నోళ్లు తెరచి నాకేసి చూస్తూనే వున్నారు. నేను క్రమంగా అదృశ్యం అయిపోవడానికి ఆరంభించాను. వారు ఆస్థితిలో నన్ను రెండుసారులు ఫోటోతీశారు. నాకు వారి ఇంగితాకారచేష్టలన్నీ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయి.

తిరస్కరిణీకిరణం పట్టు ఇంకా వుందో, తొలిగిపోయిందో నాకు తెలియలేదు. కాగా వొకనిముసం వుండి నేను కొంచెం పక్కకి తొలగాను. నేను పూర్తిగా అదృశ్యమయ్యానో, లేదో చూచుకోవడానికి గాను వెనక్కి తిరిగాను.

ఇంతలో పరిశోధకుడు కెవ్వున కేకవేశాడు, అతడు స్విచ్‌నొక్కి తిరస్కరిణీ కిరణాన్ని తగ్గించాడట. కాని నాస్థలంలో నేను లేకపోవడంతో అతనికి గాభరా ఎత్తింది. ఇంతలో నేను-స్థలాంతరంలో యథారూపాన్ని పొందినవాడైన నేను- ఇక్కడే వున్నాను అని కేకవేశాను. నన్నుచూసి నామిత్రులే కాకుండా శాస్త్రవేత్తకూడా చాలా సంతోషించాడు. తిరస్కరిణీ కిరణం ప్రస్తుతంలో ప్రసరించడానికి సామర్థ్యంగల 36 చతురపు అడుగుల గిరినుంచి నేను దాటిపోని కారణంచేత నేను తిరిగి యథాపురాకారత పొందాననీ, లేకపోతే ప్రమాదం జరిగివుండేదని శాస్త్రవేత్త చెప్పాడు.



కలుకు కూడా మందే

[౫౩౪-వ పేజీ తరువాయి.]

వుపోయింది. బెంబేలుమనిషి అయిపోయాడు. కళ్ళు లోతుకి పోయి పళ్ళు పైకివచ్చాయి. అందుతో అతనిపని ఏమీచేయలేని స్థితిలో పడింది. పిచ్చిఎత్తుతుందేమో అనే భయంకూడా తటస్థించింది. వర్తకంలో అతడు గొప్ప డబ్బుగణించాడు. అతని అస్వస్థతవల్ల ఆధనమంతా హారతి కర్పూరంలా అంతరించిపోయింది. దానితో పూర్తిగా చితికిపోయాడు. వాని దురవస్థ చూచి కొందరు స్నేహితులు, అతనికి కలిగిన ధననష్టమే దానికి కారణమన్నారు. అందరూ అదే నిజమనుకున్నారు. కాని అతడు తన నిజస్థితి వైద్యునకు తెలిపాడు. దానితో ఆడాక్టరు వానికి తగినమందు యిప్పించాడు.

అతని ఆస్థిపోయినా మరల సంతోషంగా వున్నాడంటే అతడు అలాంటి ధనం తిరిగి అపరిమితంగా గణింపగలడు.

అతని అశాంతికి కారణం ఏమంటే ? ప్రేమలేని పెండ్లి చేసుకొని యిరవై సంవత్సరాలు సంసారం గడిపాడు. అకస్మాత్తుగా ఒక వలపుకత్తె వలలో తగుల్కొన్నాడు. కాని ఆమెతో సరసాలాడటం దొంగతనం అనుకున్నాడు ధైర్యం చేసి ఆమెతో కులకలేక పోయాడు. ఆమెతో వుండాలని గాఢమైన వాంఛవున్నది. కాని సంఘనియమానికి లొంగిపోయాడు. ఆ వాంఛకి, సంఘనియమానికి మధ్య జరిగిన సంఘర్షణలో అతని మనస్సు నలిగిపోయింది. అదే అతని అస్వస్థతకు కారణమైంది. డాక్టరు ఆ రోగనివారణమునకు తగిన ఔషధం వేసాడు. అతనికి మరులుకొలిపే ఆమగువను చూడకుండా వుండమని బోధించాడు. అదే మందు. ఆమెను చూచుట మానగానే అతని మనస్సు కుదుటపడినది. తిరిగి పూర్వపుస్థితికి వచ్చాడు. మళ్ళీ వర్తకంలో లాభాలు అధికంగా కొట్టేవాడు. కాని అప్పటప్పట ఆమెను చూడడం తటస్థించేది అందుచేత అతని మనస్సు చలించేది. అయినా అతిబలవంతంమీద మరల్చుకునేవాడు. అతడు ఇప్పుడు పూర్తిగా సంఘనియమానికి కట్టుబడిన మానవుడు.

చేయకూడని సరసాలాపములు చేయుటకు ప్రోత్సహించు బుద్ధియే కులికిన తరువాత ఏదియో నేరము చేసినట్టు తోపించును. ఆ బుద్ధిని జోకొట్టుటకే ఉద్రేకమైన పొగచుట్టనో, బీడీముక్కనో, సారా చుక్కనో సేవిస్తారు నిత్యమదనావేసులు. ఆత్రాగుడు తాగినవానిని ఎట్టి పరిహాసమునకైనా, ఎట్టి దారుణకృత్యము చేయుటకైనా సంసిద్ధునిచేయును ఆమత్తు కాస్తా వదిలినవెనుక ఆవ్యక్తిని ఆ చేసిన తప్పిదమునకుగాను పిచ్చివానిగనో, ఆత్మహత్య చేసుకొనువానిగనో తయారుచేస్తుంది ఆపానము.

సరసాలాడడం పిచ్చిని ఎత్తిపనూ కలదు, కుదర్చనూ కలదు సరసము విరసములోనికి దిగినచో చంపనూ చంపుతుంది. వలవలపించుకోలేక యీర్ష్యచెం కూనీలుచేయుట కూడా మన నిత్యం పత్రికలలో చూస్తూ వున్నాం.

ఈలాంటి దురంతములను అ కట్టుటకుగాను టెల్ సాస్సీలో ఎబ్ అని నగరమందు 1928 ల ఒక శాసనము అములుజరిపిరి. ఎవరైనా పురుషుడు బహిరంగమ ఒక స్త్రీవైపు తదేకదీక్షతో చూ చుటగాని, ఆమెనుగూర్చి ముచ్చటించుటగాని, స్త్రీని ఆకర్షిం టకు దగ్గడం, నవ్వడం మొ లయిన వికారచేష్టలు చేయు కాని జరిపితే ఏభైపౌనులు జ మాన విధింపబడుట ఆశాసన లోని ఒకమరతు.

బహుభార్యాత్వం వల్ల పురుషుడికి కష్టమే కాని సుఖం లేదు

ఇద్దరుపెళ్ళాల మగడు

బహుభార్యల్ని కట్టుకున్న శివుడు, శంతనుడు, శ్రీకృష్ణుడు, దశరథుడు మొదలైనవారు ఏమైనా సుఖపడ్డారా?

రచయిత :

ఆర్. శ్రీరామమూర్తి, బి.యే.

పుట్టకపుట్టక లోకాయపుట్టితే లోకాయకన్ను లొట్టపోయింది అనే సామెత ఒకటి తెలుగులో వుంది. శ్రీమతి రాధాబాయి సుబ్బరాయన్ కేంద్రశాసనసభలో తెచ్చిన బహుభార్యాత్వ నిషేధ చట్టాన్ని తలుచుకున్నప్పుడల్లా నాకు పై సామెత జ్ఞాపకంవస్తూవుంటుంది.

మనం ఎన్నుకోక ఎన్నుకోక ఒకే ఒక స్త్రీని—శ్రీమతి రాధాబాయి సుబ్బరాయన్నును—కేంద్రశాసనసభకు ఎన్నుకున్నాము. ఎన్నుకున్నందుకు ఫలితంగా ఆమె పురుషులమీద దండెత్తి పురుషులకు బహుభార్యాత్వం లేకుండా చేయడానికి చట్టాన్ని తలపెట్టింది.

నిజానికి బహుభార్యాత్వంవల్ల పురుషుడికి కష్టమే కాని సుఖం లేదు. బహుభార్యల్ని కట్టుకున్న వ్యక్తులు మనపురాణాల్లో చాలా మంది ఉన్నారు. వారిలో ఒక్కరుకూడా భార్యలవల్ల బాగా సుఖించినట్లు కనిపించదు.

త్రిమూర్తుల్లో ఒకడైన పరమేశ్వరుడు మొదట పార్వతిని పెళ్లాడాడు. తరువాత గంగను పెళ్లాడాడు. పార్వతి పార్శ్వవర్తినిగానే వుండిపోయింది కాని గంగ నెత్తికి ఎక్కింది. వారిఇద్దరి మధ్యా సవతులపోరు ఎక్కువ అవుతుందేమో అనే భయంతో అతగాడు ఒకర్ని ఒకరు చూచుకోకుండా జాగ్రత్త పెట్టాడు.

అల్లరిచిల్లరిగా తిరిగే రాక్షసరాజు రావణాసురుడు ఒకసారి ఒక గమ్మత్తుచేసి వాళ్ళిద్దరూ కలుసుకునేటట్లు చేశాడు. రావణుడు పరమేశ్వరదర్శనార్థం వచ్చాడు. ఎంతసేపటికీ దర్శనం ఇవ్వక పరమేశ్వరుడు రావణున్ని వేచివుండేటట్లు చేశాడు.

ఆ వేచివుండడంలో రావణుడికి విసుగువచ్చింది. కాగా తన పది తలకాయలూ శివుడి కైలాసపర్వతంక్రింద పెట్టి ఆపర్వతాన్ని అల్లల్లాడించాడు. సరస్సులతో భవనాలతో, ఉద్యానవనాలతో కైలాస పర్వతం ఆకంపించింది. అప్పుడు గంగాపార్వతులు ఇద్దరూ హడలిపోయి ఒక్కసారిగా శివుణ్ణి కౌగలించుకొన్నారు.

ఇద్దరు పెళ్లాల మగడు ఇరుకున పడ్డాడనే సామెత అప్పుడే పుట్టింది. ఇరుకునపడ్డ కష్టమే కాదు ఈ గంగాగౌరులవల్ల శివుడు పొందిన కష్టాలు ఒకమాదిరిగా అయినా పోల్చుకోవాలంటే గంగాగౌరీసంవాదం అనే పుస్తకాన్ని చదవాలి. కాని ఇట్టి చిన్నవ్యాసంలో వానిని అన్నిటినీ విపులపరచడానికి అవకాశంవుండదు.

ఇద్దరు పెళ్లాల మగడే ఇంత కష్టపడితే ఇక ముగ్గురు పెళ్లాల మగడు పడ్డ కష్టాలికి అంతే వుండదు.

మనచేత నిత్యమూ నమస్కారాలు చేకొనే శ్రీరాముని తండ్రి దశరథుడు ముగ్గురు పెళ్లాల మగడు. మూడో పెళ్లాం కైకమూలంగా పెద్దకొడుకుని అడవులకు పంపి అసువులు కోలుపోయాడు.

బహుభార్యల్ని చేకొన్న పురాణపురుషుల్లో శ్రీకృష్ణుణ్ణి మించినవాడు మరిలేడు. అతనికి పదహారు వేల గోపికలు, ఎనమండుగురు భార్యలు వున్నారు. కృష్ణుడు మాయలమారి కావడంచేత ఈపదహారు వేల ఎనమండుగుర్ని జాగ్రత్తగా

నడుపుకుంటూ వచ్చాడు.

కాని అందరిలోనూ అతని విశేషదృష్టి రుక్మిణి, సత్యభామల మీదవుండేది. పారిజాతపుష్పం కారణంగా వారిమధ్య రవరవలు పుట్టాయి శ్రీకృష్ణుడు చేసిన పొరపాటు ఏమిటంటే రుక్మిణి, సత్యభామలు వుండడానికి పక్క, పక్క ఇల్లు ఇవ్వడం.

ఒకనాడు నారదుడు వచ్చి స్వర్గలోకంనుంచి తాను తెచ్చిన పారిజాతపుష్పాన్ని కృష్ణుడికి ఇచ్చాడు. ఇస్తూ తాను విశేషంగా ప్రేమించే భార్యకు దానిని ఈయవలసిందిగా కృష్ణుడికి నారదుడు ఆదేశించాడు.

కృష్ణుడు ఆపుష్పసంగతి సత్యభామకు చెప్పకుండా రుక్మిణికి ఇచ్చాడు. కృష్ణుడు చెప్పకుండా వుంటే నారదుడు ఊరుకుంటాడా? నారదుడు చల్లగా ఆసంగతి సత్యభామకు అంటించాడు.

అందుతో ఆమె అలిగింది. కొంటె కోణంగి కృష్ణుడు అనునయించాడు. శిరస్సువంచి మ్రొక్కాడు. అయినా సత్యభామ పేరలుక శ్రీకృష్ణుడి శిరాన్ని ఎడంకాలితో చాచి తన్నేవరకూ తగ్గిందికాదు.

ఆఖరికి శ్రీకృష్ణుడు స్వర్గలోకంలోనుంచి పారిజాతవృక్షాన్ని తెచ్చి సత్యభామ పెరటిలో నాటాడు. ఇందుకు రుక్మిణికి కోపం రావచ్చు. కాబట్టి ఆమాయలాడు గమ్మత్తుచేశాడు, సత్యభామ ఇంటికి, రుక్మిణి యింటికి ఉన్న సరిహద్దు గోడదగ్గర సత్యభామ దొడ్డిలో నాటాడు. మొక్క సత్యభామ దొడ్డిలోవున్నా పువ్వులు గోడమీదనుంచి కొన్ని రుక్మిణిదొడ్డిలోనూ రాలేవి. సవతులపోరుకు తట్టుకోలేక శ్రీకృష్ణుడు ఇన్నిపోకలు పోవలసివచ్చింది.

బహుభార్యాత్వంలో ఇన్ని ఇబ్బందులు వున్నాయి. బహుభార్యాత్వదోషగుణం వుండడంచేతనే రావణుడు తన అసలుభార్య మండోదరి ఒక్కత్తె చాలక రాముని భార్య సీతకోసంకూడా ఆశ పడ్డాడు. రావణుని బహుభార్యాత్వదోషగుణంచేతనే రాముడిభార్య సీత అన్నికష్టాలు పడ్డది.

పాండవకౌరవులకు ప్రపితామహుడైన శంతనుడు గంగ, సత్యవతి అనే ఇద్దరు పెళ్లాల్ని పెళ్లాడాడు. ఆ పెళ్ళిళ్ళవల్ల అతని పెద్దభార్యకొడుకు భీష్ముడికి అసలే పెళ్ళి లేకుండా పోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

నిదర్శనాలు చూప తలుచుకుంటే అంతంవుండదు. ఎన్ని నిదర్శనాలు చూచినా బహుభార్యాత్వం వల్ల పురుషుడికి కష్టమేకాని సుఖం లేదు. అయితే అంతమాత్రంచేత ఆకష్టాన్ని పురుషుడు పూనుకుని తొలగించుకోవాలి. కాని మధ్యను ఆడది ఒకతె బయలుదేరి తొలగించపూనడం పౌరుషప్రధానులయిన పురుషులు భరింపతగ్గది కాదు.

విజ్ఞానవిషయాలు

ప్రపంచం అంతటిలోనూ 150 మిలి యను గ్రోసుల అగ్గిపెట్టెలు ఏడాదికి ఉపయోగింపబడుతున్నాయి. అందులో ాందూదేశంలో ఉపయోగింపబడేవి 17 మిలియను గ్రోసులు.

... ...

హిందూదేశంలో ఏడేసి నిమిషాలకు ఒక్కొక్క మనిషివంతున పాముకాటు ల్ల మరణిస్తూవున్నారు.

... ...

ఒంటె తనమూపురంలో కొవ్వును లవచేసుకుంటుంది. ఎద్దడికాలంలో దే దానికి ఆహారంగా ఉపయోగి స్తుంది. ఒంటెకు పనిఎక్కువయినా, సరి యిన ఆహారంలేకపోయినా మూపురం త్తు తగ్గిపోతుంది.

... ...

న్యూజిలెండు స్త్రీలసగటు ఆయుర్దా యం 68 ఏళ్లు; ఆదేశపు పురుషుల సగ టు ఆయుర్దాయం 64 ఏళ్లు. ఇంత అధిక మైన సగటు ఆయుర్దాయం ఇంక ఏదేశం లోనూ లేదు.

... ...

మానవుని హృదయకోశం దినానికి లక్షసారులు ముడుచుకొంటుంది.

... ...

ఒక జర్మన్ కంపెనీ ఒకవింత కెమీ రాను కన్నది. దాని రివాల్వింగ్ లెన్సు సికండుకు 8 వేల ఫొటోలు తీస్తుంది.

... ...

ప్రపంచంలోని మనుష్యులసంఖ్యను పపంచంలోని మోటారుకార్ల సంఖ్య తో భాగిస్తే ప్రతి 48 గురు మనుష్యు లకు ఒక్కొక్క మోటారుకారు వున్న ట్టు తేలింది.

ఇపుడు ప్రపంచంమీద పనిచేస్తూ వున్న మోటారుబండ్ల సంఖ్య 4,30,78,630. అందులో 3,00,00,000 కార్లు అమెరికన్‌లవి.

... ...

అమెరికాసంయుక్తరాష్ట్రాల్లో ప్రతి ఐదుగురు మనుష్యులికి ఒక్కొక్కకారు వంతున వుంది.

... ...

అమెరికాలోని కారులను మినహా యిస్తే మిగిలిన ప్రపంచంలో ప్రతి 137 గురు మనుష్యులకు ఒక కారువంతున వుంది.

... ...

ఒక్క అంగుళం చేరని కప్పడానికి ఒకదాని వెంట ఒకటి పెట్టుకుంటూ వస్తే 333 వెంట్రుకలు కావాలిసి వుం టుంది.

... ...

గుర్రాల్లోనూ, గొర్రెల్లోనూ మగవాని కంటె ఆడవి ఎక్కువగా పుడతాయి.

... ...

ఇతరభాషల్లోనుంచి విస్తారంగా పదాల్ని తీసుకునే ప్రపంచభాషల్లో ఇం గ్లీషు మొదట చెప్పతగింది. ఆంగ్ల నిఘం టువులోని మూడింట ఒకవంతు పదా లేనా ఆంగ్లోశాగ్జన్ ఉత్పత్తికలవి కావు.

... ...

దూరాన్నుంచి వింటే సింహగర్జనా, నిప్పుకోడికూతా ఒక్కలాగే వుంటాయి.

'బ్రహ్మచారి ముదిరినా, బెండకాయ ముదిరినా పనికిరావని పాతసామెత

బ్రహ్మచారి ముండావాళ్లు

పెళ్ళీడు వచ్చిన ఆడపిల్లల తండ్రులకు బ్రహ్మచారులు ఉపాస్యదైవాలు.

ఉద్యోగాలిచ్చే కంపెనీయజమానులు—
ఇళ్లు అద్దెకుఇచ్చే ఇంటియజమానులు—
పౌరులందరిని సమంగాచూడవలసిన ప్రభుత్వాలు—
బ్రహ్మచారుల్ని చిన్నచూపు చూడ్డానికి ఏమిటికారణం?

రచయిత:

ఎ. శేషాచలపతి, బి. ఏ.

భారతదేశంలో పూర్వపు పుణ్యదినాల్లో—అనగా ధర్మం నాలుగుపాదాలా నడిచినరోజుల్లో—బ్రహ్మచారులకు బ్రహ్మాండమైన గౌరవంవుండేది. బ్రహ్మచారులకు ఆరోజుల్లో బ్రహ్మరథం పట్టేవారు.

భీషణబ్రహ్మచర్యవ్రతం అవలంబించడంచేతనే భీష్ముడు సార్థకనామధేయుడు అయ్యాడని పురాణాలు ఘోషిస్తూవున్నాయి. ఆంజనేయాదులు అస్ఖలితబ్రహ్మచారులు కావడంచేతనే అతిలోకబలశాలురు అయ్యారనికూడా పురాణాలు పేర్కొంటూవున్నాయి. బ్రహ్మచర్యవ్రతచర్యాదీక్షితుడంటే ఆరోజుల్లో మానవాతీతుడుగా గౌరవింపబడేవాడు

అనేకవిషయాల్లో ఆనాటి మంచి అంతా ఈనాడు చెడ్డగా మారిపోయింది. బ్రహ్మచారులవిషయంలోకూడా అంతే జరిగింది.

ఈనాడు బ్రహ్మచారులకు సంఘంలో గౌరవస్థానంలేదు. వారి ఉనికి ప్రభుత్వాలకు కన్నెఱ్ఱ కలిగించేదిగావుంది. ఉద్యోగాలిచ్చే యజమానులు, కొంపల్ని అద్దెకి ఇచ్చే గృహస్థులుకూడా బ్రహ్మచారుల్ని ఆదరించడంలేదు.

సంఘంలో బ్రహ్మచారులకు ఆదరణలేక పోవడమేకాకుండా సారస్వతంలో వారికి సముచితగౌరవంకూడా లేకుండావుంది. బ్రహ్మచారి శతమర్కటః అనే ఉపనిషద్వాక్యం ఒకటి మనసారస్వతంలో వెలసి బ్రహ్మచారులపట్ల మన సంఘానికి, సారస్వతానికి ఎంతటి ఆదరణవుందో వెల్లడిచేస్తూవుంది.

బ్రహ్మచారులను ఏదోన్యూనత పరుద్దామని ఆవాక్యనిర్మాతలు ఒక్కొక్క బ్రహ్మచారి నూరుకో తులపెట్టు అన్నారు.

మానవుడు కోతినుండిపుట్టాడ పాశ్చాత్యశాస్త్రవేత్తలు చేయ చెబుతూవున్నారు. అట్టి స్థితిల మానవుడి వివిధదశల్లో ఒకదశ యిన బ్రహ్మచారిదశలోనే అత కోతి అనడం ఏమిన్యాయం? ఒక బ్రహ్మచారులేకాదు మానవుల తా కోతులే.

ఈసంగతి తెలిసికూడా బ్రహ్మచారులుమాత్రమే కోతులనే భ వంతోనే ప్రజలువుంటే దానికి బ్రహ్మచారులు చింతపడవలసిందిలేదు తోకతలపాగలు, బిరుదుతోకల గల మనుష్యులు కోతులుగాక వల మౌంజీధారులయిన బ్రహ్మచారులు ఒక్కరే కోతులుకావడ కలియుగధర్మమనుకుని తృప్తిపడాలి. ఇంతకీ రాముడు రావణసంహారంచేసింది కోతులమూక సాయంతోనేగదా! రాముని కోతిమూకలో ప్రతినూరుకోతులస్థానంలో ఒక్కొక్క బ్రహ్మచారిని పెట్టినా ఆపనిజరిగివుండేది అని అంగీకరించే వాళ్లే బ్రహ్మచారి శతమర్కటః అనే ఉపనిషద్వాక్యాన్ని వాడాలి. కాని ఇతరులకు దానిని ఉపయోగించే హక్కులేదు.

బ్రహ్మచారి శతమర్కటః అనే వాక్యం బ్రహ్మచారులపట్ల నై

...వ్యానుసంధానం చేయడానికి కల్పించారు. కాని తరిచిచూస్తే అది బ్రహ్మచారులకు కొత్తగొప్పను ఆ...పెంచేదే అయింది.

బ్రహ్మచారులకు నైచ్యానుసంధానం చేయడానికి ఉద్దేశింపబడ్డ ...గానుడులు మరికొన్ని కూడా వున్నాయి.

అట్టి నానాడుల్లో బ్రహ్మచారి ముదిరినా, బెండకాయ ముదిరినా పనికిరావనే సామెత ఒకటి.

బ్రహ్మచారిని బెండకాయతో పోల్చడం నీచోపమ అని నాతాత్పర్యం. ముట్టుకుంటే నూగు గుచ్చుకొనే—పట్టిచూస్తే పలకలు పలకలుగా వుండే—కోస్తే జిగురు ...యటికి కార్చే బెండకాయల్తో బ్రహ్మచారుల్ని పోల్చడం ఎంత అన్యాయం!

ఇట్టి అన్యాయపు పోలిక బ్రహ్మచారుల నెత్తిని రుద్దడమే కాదు, బ్రహ్మచారుల్ని గురించి పలికేటప్పుడు కేవలం నాలీసుగా బ్రహ్మచారి ముండావాళ్ళని కూడా అనడం పరిపాటి అయిపోయింది. ఇట్లా అనేవారు అందరూ గృహస్థులే. అయితే, ఆగృహస్థులు అందరూ పుట్టుకతోనే గృహస్థులయి పుట్టారా? వారూ కొంతకాలం – వారిప్పుడు పలికే పలుకులో – బ్రహ్మచారి ముండావాళ్లు అయివున్నవాళ్ళే. కోడలు రావడంతోటే అత్తతానూ ఒకప్పుడు కోడల్ని అనేసంగతి మరిచిపోయినట్లే గృహస్థులు పెళ్లాలు ...క్కలోకి రావడంతోటే తామూ ఒకప్పుడు బ్రహ్మచారులమనే సంగతి మరిచిపోతారు. అందుతో అత్తలు, గృహస్థులు వరుసగా కోడళ్ళమీద, బ్రహ్మచారులమీద దండెత్తుతారు. పూర్వాశ్రమం సంగతి పూర్తిగా మరిచిపోయే అత్తముండలమూలాన్ని కోడళ్ళు, గృహస్థముండావాళ్ళ మూలాన్ని బ్రహ్మచారులు ప్రస్తుతకాలంలో నానావస్థలకు పాల్పడుతూ వున్నారు.

చూడండి: ఒక బ్రహ్మచారి ఉద్యోగంకోసం ఒక కంపెనీ యజమాని దగ్గరకు వెళతాడు. అతడు బ్రహ్మచారి కులం, వయస్సు, విద్య, అనుభవం మొదలయినవి అన్నీ అడుగుతాడు. పూజ అంతా అయిన తరవాత మంగళవాచకం లాగున చివరని అతగాడు ఉద్యోగాన్వేషిని 'అబ్బాయి! నీకు పెళ్లి అయిందా?' అని అడుగుతాడు.

ఆప్రశ్నకు ప్రత్యుత్తరం 'అయింది' అని వస్తే సరే సరి. లేకపోతే అభ్యర్థికి ఉద్యోగం లేకపోయిందన్నమాటే. వివాహితులకే ఉద్యోగాలు ఇవ్వడంలో యజమాల ఉద్దేశాలు రెండు విధాలుగా వుండవచ్చు.

ఒకటి: గృహస్థుకు ఉద్యోగం యిచ్చి జీతం ఇవ్వడంలో ఒక్క గృహస్థునే కాకుండా ఆ గృహస్థు పెళ్ళాన్ని పిల్లల్నికూడా పోషించబోతున్నామనే అహంభావం యజమానికి కలుగుతుంది.

రెండు: బ్రహ్మచారులకు కుటుంబపోషణాదిభారం లేదు కాబట్టి అతనికి డబ్బుయొక్క అక్కర అంతగావుండదు. అందుచేత అతడు ఆ ఉద్యోగం నిలుపుకునే విషయంలో అంత శ్రద్ధగావుండడు. శ్రద్ధలేనివాడు పనిశాగా చేయడు.

అయితే బ్రహ్మచారులను గురించి యజమానులుపడే ఈఉద్దేశాలు రెండూ ఎంతవరకు సమంజసాలో కొంత విచారిద్దాము.

గృహస్థుకు ఉద్యోగం ఇవ్వడంలో ఆగృహస్థునే కాకుండా ఆ గృహస్థు పెళ్ళాన్ని, పిల్లల్నికూడా పోషించబోతున్నామనే అహంభావంతో యజమాని తృప్తిపడే విషయాన్ని గురించి ముందు విచారిద్దాము. మనిషి బ్రహ్మచారి అయినంతమాత్రంచేత అతనికి సంసారతాపత్రయం ఏమీవుండదని, అతడు కేవలం ఇలో నారాయణమ్మగా – ఒంటిపిల్లి రాకాసిగా వుంటాడని అనుకోడం చాలాతప్పు అభిప్రాయం. ఏమంటే కొందరు బ్రహ్మచారులకు గృహస్థులకంటె హెచ్చుగా సంసారపు జంజాటన వుంటుంది. ఇట్లా అనడంచేత అతనికి పెళ్ళికాని పెళ్లాలు (నిఘంటువులు వీరినే ఉంపుడుకత్తెలు అంటాయి) వుంటారనీ, అతనికి నాన్నా అని పిలవని పిల్లలు (నిఘంటువులు వీరినే పుంశ్చలీపుత్రులు అంటాయి) వుంటారని అనడం నాతాత్పర్యం కాదు. నేను బ్రహ్మచారిని కాకపోయినా బ్రహ్మచారులంటే నేను అంత తృణీకారభావంతో లేను. నాకు ప్రాణంలో

ప్రాణంగా మెలిగే స్నేహితుల్లో బ్రహ్మచారులు కొందరు వున్నారు. వారి సంగతి సమీపించి చూచిన కొద్దీ వారి సంసారబాధ్యతలు చాలా భారమైనవి కావడం నాకు తెలిసివచ్చింది. రిటైరై ముదిసి ముప్పువున్న తండ్రిని పోషించవలసిన భారం ఒకనికి–రోగిష్టిఅయిన తల్లిని పరిచరించవలసిన బాధ్యత ఒకనికి– ఇల్లుపట్టిన వెధవాడపడుచుకి చదువు చెప్పించవలసిన విధి ఒకనికి– అలోకానికి వేంచేసిన అన్న భార్యకు, పిల్లలకు తిండిపెట్టి పెంచవలసినపని ఒకనికి. తాను కాపరంవున్న యింటి యజమాని చనిపోగా ఆయింటియజమానురాలిని, యింటిని జాగ్రత్తపెట్టవలసినభారం ఒకనికి. ఇట్లా నా స్నేహితబ్రహ్మచారులకు–మిగతా బ్రహ్మచారులు కూడా ఇట్టి స్థితిలోనే వున్నారనడం లోకసత్యం– సామాన్యసంసారులకంటె భారమైన, ప్రబలమైన, విశేషమైన, విశాలమైన సంసారలాంపట్యం తగులుకొనివుంది. ఇట్టివారికి కంపెనీ యజమానులు 'మీరు గృహస్థులుకారు కాబట్టి మీకు ఉద్యోగాలు ఈయడానికి వీలులేదని అనడంలో ఏమైనా న్యాయంవుందా?

బ్రహ్మచారులకు డబ్బు అక్కరతక్కువ కాబట్టి వారు ఉద్యోగాల్ని నిలుపుకునే విషయంలో అంత శ్రద్ధగా వుండరు కావున వారికి ఉద్యోగాలు ఈయకూడదనే వాదంకూడా అంత పరిగణింపతగింది గా లేదు.

ఎట్లా అంటారా? బ్రహ్మచారులకు డబ్బు అక్కర తక్కువగా వుంటుందనడం లోకజ్ఞత కాదు. ఆ మాటకువస్తే గృహస్థులకే డబ్బు అక్కర తక్కువ. వారికిపెళ్లిఅయిపోయింది. కాగా వారు పంచికి బదులు అంగోస్త్రం కట్టుకున్నా, వారి చొక్కాకు ఎన్ని చిరుగులు వున్నా, వారి పైమీద బట్ట తుండుగుడ్డకు చిన్నతమ్ముడైనా, వారి తలకు మామూలు కొబ్బరినూనె రాసుకున్నా, వారి గొడుక్కి కాము, ఊచలుతప్ప గుడ్డలేకపోయినా, వారిజోళ్ళు ఇక్ష్వాకులనాటి అతుకుల బొంతలు అయినా వారికి ఏమీ ఇబ్బందిలేదు. ఇతరులు ఆక్షేపించినా కట్టుకున్నపెళ్ళాం కట్టుబడేవుంటుంది.

మరి బ్రహ్మచారులసంగతి విచారించండి. అతనికి పెళ్ళికావలసివుంది. అతనిమీద ఇతరులు పెళ్ళిచూపులు బరుపుతూవుంటారు. అతని పంచెకు దమ్మిడీకాసంత చిల్లివున్నా పెళ్లిచూపులవారు అతన్ని ఈసడించేస్తారు. అతను కోటుమీద కోటుతొడిగి డాబుగా వుండకపోతే పెళ్ళిచూపులవారు అతని బక్కపేగులు చూసి చక్కాపోతారు. అతని ఖండువా పొడుగ్గా, పసందుగా వుండకపోతే పైమీద బట్టైనా మంచిది వేసుకొని ఈ పెనులోభి పెళ్ళాన్ని ఎట్లా పెట్టి పోషిస్తాడనే సందేహం పెళ్ళిచూపులవాళ్ళకి కలుగుతుంది. అతడు తలకి మామూలు కొబ్బరినూ వ్రాసుకోవడంతో తృప్తిపడకూడదు. ఏకేశరంజన్ ఆయిలో, కామినియా అయిలో కొనుక్కు అధమపక్షం రోజుకు రెండుసా లన్నా వ్రాసుకుంటూ పెళ్ళిచూ ల వారికళ్ళకే కాకుండా ముకు లకుగూడా తన గొప్పని వాసన ట్టించాలి. కాళ్ళకి వన్నెవన్నెల డువుండాలి, చేతిలో నిత్యమూ కొత్తగావుండే గొడుగు, దేవుడు చాలా మేలుచేస్తే వాచి మొదలయినవి ఎన్నోవుం లి. బ్రహ్మచారికి డబ్బులేందే అన్నీ ఎక్కడనుంచి వస్తాయి? బట్టి బ్రహ్మచారికి డబ్బు అక్క తక్కువగా వుంటుందనడం స సమ్మతమైన విషయంకాదు. బ్ర చారి ఉద్యోగం నిలబెట్టుకోవ నికి ప్రయత్నించడనడంకూడా దే. ఏమంటే బ్రహ్మచారికి ఉద్ గంవుంటేకాని పెళ్ళికాదు. బ్ర చారికి మోక్షంపెళ్లే కాబట్టి మోక్షంకోసం అతడు ఉద్యోగ నే తపస్సులో ఏకాగ్రచిత్తు వుంటాడు. ఇక పెళ్ళిఅయిన వాత ఉద్యోగాన్ని నిలుపుకోడా అతగాడు ప్రయత్నిస్తాడని కం యజమానులు అంగీకరిస్తూనే న్నారు. కాగా బ్రహ్మచార ఉద్యోగాన్ని నిలుపుకోడానికి యత్నించరనే కారణంచేత ఉద్ గాలు ఇవ్వకూడదని అనుకోవ కేవలం పొరపాటు.

అంతేకాక ఉద్యోగకార్య

ాణ విషయంలో గృహస్థులకంటె బ్రహ్మచారులే యెక్కువ ప్రయోజనకారులుగా వుంటారనే సంగతి కంపెనీయజమానులు సూక్ష్మదృష్టిని ఉపయోగిస్తే తెలిసి వస్తుంది.

గృహస్థులకు బ్రహ్మచారులకున్న ఏకాగ్రతవుండడానికి అవకాశంలేదు. ఏమంటే అందరి గృహస్థులభార్యలూ అనుకూలవతులై వుండరు– తనకు నగలు కావాలనో, ఇంటికి పాత్రసామగ్రి కావాలనో– దేనికోదానికి పేచీపెట్టని పెళ్ళాం వుండనే వుండదనడం, అతిశయోక్తికాదు. పేచీపెట్టే పెళ్ళాలమీద కొసరుగా పేచీపెట్టేపిల్లలు. ఆడపిల్లకు ఎడతెగని జ్వరం – చంటిపిల్లలకు తరుచు జలుబు పుడుచుతుంటుంది. పెద్ద పిల్లాడు పెద్దఅల్లరిగచ్చుకాయ. ఇన్ని చీదరల్లో, ఇన్ని చిక్కుల్లో గృహస్థుకు చిత్తశాంతి ఎక్కడ వుంటుంది? శాంతిలేని ఆ గమీ ఉద్యోగకార్యనిర్వహణ భారాన్ని ఎట్లు తృప్తికరంగా వహిస్తాడు?

తృప్తికరంగా వహించలేడు అని వేరే చెప్పవలసినపనిలేదు.

స్థితి ఇట్టిదికాగా బ్రహ్మచారులు గృహస్థులవలె శ్రద్ధగా పనిచేయరని అనుకోవడం పొరపాటు—

అయితే బ్రహ్మచారులపట్ల ఈ 'పొరపాటు' అభిప్రాయం కంపెనీ యజమానులకు ఎందుకు కలిగింది? ఎందుకు కలిగింది ఏమిటి? కంపెనీ యజమానులూ ఇప్పుడు గృహస్థులై తామున్నూ ఒకప్పుడు బ్రహ్మచారులమనే సంగతి మరిచిపోవడం చేతనే.

గృహస్థులకు కలిగిన ఈ రీతి మరుపుచేతనే బ్రహ్మచారులు ఉన్నవూరు విడిచి పొరుగూరు వెళ్ళినా వారిని బాధలు వెన్నంటి వస్తూ వున్నాయి. కంపెనీ యజమానులు వారికి ఉద్యోగాలు ఈయజానికి జంకుతారు. ఇంటి యజమానులు వారికి ఇల్లు అద్దెకు ఈయడానికి సందేహిస్తారు.

మదరాసువంటి మహాపట్టణంలో సాధారణంగా ఇంటి వీధిగుమ్మాలకు 'ఈయింటిలోభాగం బాడుగకు ఇవ్వబడును' అని బోర్డులు వేలాడతీయబడి వుంటాయి. కొన్ని కొన్ని బోర్డులమీద బ్రాహ్మలకు మాత్రమే అనే షరతువుంటుంది. ఆబోర్డుచూసి షరతులబాధ లేకుండా చూసుకుని బ్రహ్మచారి అయినవాడుపోయి పోర్షన్ చూపించమంటే ఇంటి యజమాని వచ్చిన మనిషిని నఖశిఖపర్యంతం పరికించి తమరు ఒంటరిగా వుంటారా, కుటుంబంతో వుంటారా అని ప్రశ్నిస్తాడు. అప్పుడు బ్రహ్మచారి సత్యహరిశ్చంద్రుడై 'నాకు యింకా వివాహం కాలేదంటే అతనికి ఆయింటిలో తలదాచుకోడానికి తావుదొరకదు.

బ్రహ్మచారిమాత్రం మనిషి కాడా? ఎండనుంచి, వాననుంచి, గాలినుంచి అతనికిమాత్రం రక్షణ అవసరంలేదా? అతనికిమాత్రం గది నాలుగుగోడలమధ్యా తలుపు వేసుకుని రహస్యంగా, నెమ్మదిగా నిర్వర్తించుకోవలసిన పనులు లేవా?

అట్టిచో గృహస్థు –దిక్కుమాలినవారికి అందరకూ రక్షకుడు కావలసిన గృహస్థు– అద్దెకు ఈయడానికి ఉద్దేశింపబడ్డ తన యింటిలో కొంతభాగాన్ని నెలనెలకు డబ్బిస్తాననే బ్రహ్మచారికి ఎందుకు ప్రసాదింపకూడదు? పండినపెరటి కల్పకం కావలసిన గృహస్థు బ్రహ్మచారులను ఇట్లా ఇంటిలో చేరనీయకుండా వెలిపెట్టడంలో ఏమి న్యాయం వుంది?

పోనీ బ్రహ్మచారి కొంచెం అబద్ధంలోకి జారి 'నాకు పెళ్లి అయింది కానండి– ప్రస్తుతం నాభార్య గర్భవతిగావుంది. పురిటికి పుట్టింటికి వెళ్ళింది. కాగా నేను ఇప్పట్లో మాత్రం నాతిగల బ్రహ్మచర్యవ్రతం జరుపుతూ వున్నాను. ఈదీక్ష కొద్దిరోజుల్లో వదిలిపోతుంది' అనిఅన్నా గృహస్థు ఒప్పుకోడు. తనువుండే బిగిని ఏమాత్రం సడలించడు. బ్రహ్మచారి ఇంట్లో ప్రవేశిస్తే కొంప గుండమై పోతుందని గృహస్థు భయం.

పెళ్ళాం అనే వస్తువును తెచ్చి ప్రత్యక్షంగా చూపిస్తేకాని ఇంటి యజమాని అద్దెకు వచ్చిన వాని మాట నమ్మడు. బ్రహ్మచారులూ, నాతిగల బ్రహ్మచారులూ కూడా అద్దె ఇండ్లలోకి రారానివారే. అద్దె ఇళ్ళకోసం బ్రహ్మచారి ముందావాడు పెళ్ళాన్ని ఎక్కడనుంచి అనుకున్నంతలో తీసుకు వస్తాడు?

పెళ్ళాం అనేది బజారులో కొనుక్కుని వచ్చేవస్తువా? తోటలో కోసుకువచ్చేవస్తువా? ఏతావతా చెప్పేది ఏమిటంటే పెళ్ళాం అనే సర్టిఫికెట్టును తెచ్చి చూపిస్తేగాని అద్దెకువచ్చినవారికి గృహస్థు ఇల్లు ఇవ్వడని—

గృహస్థు ఇట్లా బ్రహ్మచారులకు ఇల్లు ఇవ్వకపోవడానికిగల కారణాలని గురించి పరిశోధనసాగించడం అప్రస్తుతంకాదు. గృహస్థుకి ఒకటేభయం. బ్రహ్మచారి ముండావాళ్లు ఇంటిలో చేరితే తన భార్యనో, ఈడేరిన తన కూతురినో, కొత్తగా కాపరానికి వచ్చిన తన కోడలినో చెరుపుతారని గృహస్థు ఆందోళన. బ్రహ్మచారి అంటే బ్రహ్మచర్యవ్రతదీక్షితుడు. బ్రహ్మచర్య మనగా స్త్రీనిముట్టకుండా వుండడం. అట్టి నియమంతోవుండే బ్రహ్మచారి విషయంలో గృహస్థు ఇట్టి నీచాభిప్రాయంతో వుండడం అది అతని నీచబుద్ధికే నిదర్శనం.

తనకు పరిచితిలేని బ్రహ్మచారి విషయంలో గృహస్థు అనుమానం పొందడం కొంతవరకు కాకపోతే కొంతవరకేనా సమర్థనీయమై వుంటుంది. కాని తన పార్శ్వవర్తిని అయిన తన పెళ్లాన్ని, సచ్ఛీలత గల తనరక్తంవల్ల పుట్టిన తనకూతుర్ని, వచ్చింది కొత్తకావడంచేత ఆకుమరుగు పిందెగావుండే తనకోడల్ని గృహయజమాని అనుమానించడంకంటె అనుచితం మరి ఒకటి వుండదు. ఆడది స్వభావంచేత సచ్ఛీలాలు కావాలికాని నిర్బంధంచేత పతివ్రతకావడం ఏమంత మెచ్చతగిన విషయంకాదు. గృహయజమానులకు ఈలోకసత్యం ఆకళింపుకు రాకపోవడం బ్రహ్మచారుల దురదృష్టమనాలి.

ఇట్లా కంపెనీ యజమానులు, గృహ యజమానులు మాత్రమే కాకుండా ప్రభుత్వాలుకూడా ఇపుడు బ్రహ్మచారుల్ని చిన్నచూపులు చూస్తున్నాయి. నిదర్శనం చూపమంటారా? ఫాసిస్టు ఇటలీ, నాజీ జర్మనీ తీసుకోండి. ఆదేశంలో బ్రహ్మచారులకు ప్రభుత్వంవారు పట్టుబట్టి బొత్తిగా సుఖం లేకుండా చేస్తున్నారు. బ్రహ్మచారులకు ప్రత్యేకమైన పన్నులు. ఇతరపన్నుల రేట్లలో గృహస్థులమీదకంటె బ్రహ్మచారులమీద భారం ఎక్కువ. పిల్లల్ని పుట్టించిన గృహస్థులికి బహుమానాలు. బ్రహ్మచారులకు బహుమానాలు లేవు సరిగదా పైగాపన్నులభారం.

ఇట్లా ప్రభుత్వాలు, కంపెనీ యజమానులు, గృహయజమానులు బ్రహ్మచారులమీద బహిష్కారమనే బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగిస్తూవుంటే బ్రహ్మచారులు ఎట్లా బ్రతుకుతారు? ఈవిశాలవిశ్వంలో బ్రహ్మచారుల్ని కాంక్షతో చూచేవారు, వారిని ప్రేమతో పరికించేవారు లేనేలేరా?

వుండడం వున్నారు పెళ్ళికావలసిన కూతుళ్ళ తండ్రులు నిరంతరం బ్రహ్మచారులకోసం అన్వేషణలు సాగిస్తూవుంటారు. వారు కొంతవరకు బ్రహ్మచారులంటే అనుకూలభావంతోనే వుంటారని మనం చెప్పకోవచ్చు. పెళ్ళి కావలసిన తమకూతుళ్ళభారాన్ని తమనుంచి తప్పించగల సమర్థులు ఒక్క బ్రహ్మచారులే కాబట్టి కూతుళ్ళ తండ్రులకు బ్రహ్మచారులంటే కొంత ప్రియభావం ఏర్పడివుంది. ప్రభుత్వాలచేత, కంపెనీ యజమానులచేత, గృహయజమానులచేత బహిష్కరింపబడే బ్రహ్మచారులు పెళ్లీడువచ్చిన ఆడపిల్లల తండ్రుల వద్ద బ్రహ్మానందాన్ని పొందుతూవుంటారు. బ్రహ్మచారులకు ఆ కాస్త బ్రహ్మానందముకూడా లేకుండావుంటే బ్రహ్మచారిజాతి ఏనాడో ఈప్రపంచాన్నుండి లుప్తమైపోయివుండేది. కాగా బ్రహ్మచారిజాతి ప్రపంచంలో నిలిచివుండడానికి కారణభూతులైన పెళ్లీడు వచ్చిన ఆడపిల్లల తండ్రులకు బ్రహ్మచారులతోబాటు నేనున్నూ కృతజ్ఞతాపూర్వకనమస్కారాలు సమర్పిస్తూవున్నాను.

అయితే చివరిని ఒక సంగతి. బ్రహ్మచారిశబ్దం చాలా విశాలమైంది. అందులో చేరే జనాభా చాలారకాలుగావుంది. ఆ అన్నిరకాలకూ బ్రహ్మచారిశబ్దం వర్తించదు. యువకులైయుండి పెళ్ళి కాని జాతివారొక్కరే నికరమైన బ్రహ్మచారులు.

నాతిగల బ్రహ్మచారులు ఎవ

హా బ్రహ్మచారి జాతిలోకి రాకూ ...దు. రారు. త్రిమూర్తుల్లో ఒక ...డైన శివుణ్ణి మనపురాణాలు వర్ణిం...డంలో అతడు గృహస్థు, బ్రహ్మ...చారి అని కూడా వర్ణిస్తాయి. ఇట్టి ...వారు కొందరు ఇప్పుడున్నా వున్నా...రు. కొందరికి పెళ్ళి అవుతుంది. అం...దుచేత వారు గృహస్థులు. కాని ...వారి పెళ్ళాలు వారితో కాపురం ...చేయరు. లేచిపోయి వేరే వుంటా...రు. అందుచేత వారు బ్రహ్మచా...రులు—నాతిగల బ్రహ్మచారులు— ...అవుతారు. అయితే వీరికి అసలు ...బ్రహ్మచారుల్లో స్థానం యియ్య...కూడదు.

ఈరకంవారేకాక మరి కొన్ని ...కాల బ్రహ్మచారులుకూడా వు...న్నారు. పెళ్ళాం బయటవుండి మూ...డురోజుల నోటీసు ఈయడంచేత ఆ మూడు రోజులకు బ్రహ్మచారులు అయ్యేవారు ఒకరకం. ఈ రకం వారి బ్రహ్మచర్యం తాత్కాలికం కాబట్టి వీరిని అసలు బ్రహ్మచారి జాతిలో జమకట్టడానికి వీలులేదు. మనం ఒకవేళ దయదలచి వారిని బ్రహ్మచారులజాతిలో జమకట్టడానికి ప్రయత్నించినా ఆ తాత్కాలిక బ్రహ్మచారుల భార్యలు స్నానాలుచేసి శుచిరాండ్రై వచ్చి తమ భర్తల్ని బ్రహ్మచారి లోకంలో నుండి రాత్రికి రాత్రి ఉద్ధరించి తిరిగి గృహస్థు లోకంలోకి గెంటుతారు. కాగా పట్టుపట్టిన్నీ వారిని మనం బ్రహ్మచారి లోకంలో నిలపలేము. పెళ్ళాం గర్భిణి అయివుండగా బ్రహ్మచారితనంలోవుండే వారిసంగతిన్నీ ఈమాత్రమే. పెళ్లాన్ని ఇంటివద్దవదలి తరుచు క్యాంపులకు తిరిగేవారున్నూ ఒకజాతి బ్రహ్మచారులేకాని క్యాంపుల్లో వుండగా అట్టివారి బ్రహ్మచర్యంకూడా క్యాంపుకు వెళ్ళడం సామాన్యవిషయం కాబట్టి వారిని బ్రహ్మచారుల్లో చేర్చకూడదు.

చివరకు తేలిందేమిటంటే యువకులై వుండి పెళ్ళి కాని జాతివారొక్కరే సిసలైన, నికరమైన బ్రహ్మచారులు అని. వ్యాసంలో బ్రహ్మచారిశబ్దం వాడబడినప్పుడల్లా వారిని ఉద్దేశించే వాడబడిందనే సంగతి పాఠకులు జ్ఞప్తియం దుంచుకోవాలని నా ప్రార్థన. ఇతర రకాల—అటూ ఇటూకాని—బ్రహ్మచారుల ప్రసక్తివస్తే అది అప్రధానమైంది గా భావించాలని నా మనవి.

రాష్ట్రగానము

ఆంధ్రపుత్రా ?

ఊరకుంటే మేలు లేదోయ్ లేదోయ్
ఆంధ్రరాష్ట్రంబింక రాదోయ్ రాదోయ్ ఊర॥
ఆంధ్రరాష్ట్రము లేక అమితకష్టములు మన
మనుభవిస్తున్నాము గనవోయ్ గనవోయ్ ఊర॥
ఆంధ్రరాష్ట్రఅవసరం ఆంధ్రులకు లేకుంటె
అన్యనాయకులకేం బాధోయ్ బాధోయ్ ఊర॥
గాంధి జవహారులంటె గలరు భారతమునకె
ఆంధ్రరాష్ట్రంబంటె అంతగా నాలించ— రూర॥
ఆంధ్రుడవు నీవైన అసువులైనయిమ్ము
అంధుడవు నీవైన అణగిమణిగియుండు ఊర॥
ఆంధ్రరాష్ట్రముమనకు అవశ్యము కావాలి
వలయుచో పోరాడవస్తమంటరు స్త్రీలు ఊర॥
ఆంధ్ర వీరరసంబు ఆంధ్రవిజ్ఞానంబు
ఆంధ్ర బాహుబలంబు ఆంధ్రుల పౌరుషము చూప॥
ఆంధ్రుడవు నీవైన ఆంధ్రరక్తంబున్న
ఆంధ్రరాష్ట్రముకొరకు అతిత్వరగ పోరాలి ఊర॥
ఆంధ్రరాష్ట్రలక్ష్మి హస్తములయందుండి
పారతంత్ర్యంబుచే పలుపాట్లు బడుచుండ ఊర॥
సత్వరస్వారాజ్య సంప్రాప్తివలయుచో
ఆంధ్రరాష్ట్రముమనకు అవసరము అవసరము ఊర॥
బోధింపు మింటింట పూజింపు మాతను
ఎగురవేయుము తెలుగు జెండాను యిటుపైని ఊర॥
పురజనులహక్కులను పూర్తిగా కాపాడ
ఆంధ్రరాష్ట్రముమనకు అతివేగ రావాలి ఊర॥
రైతుసోదరులలో రగులుచున్నదవాగ్ని
మారుతావేశమున మండిపడుచుండంగ ఊర॥
ఆంధ్రులనబడువారు అతిదీనతనుగుంద
ఆంధ్రనాయకులంత ఆందోళము జేయ ఊర॥
ప్రత్యేకరాష్ట్రంబు ప్రాప్తించిననెగాని
పారతంత్ర్యముబోదు పారతంత్ర్యముబోదు ఊర॥
ఒకనాడు మనయాంధ్ర మకళంకమగుకీర్తి
స్వీయరాష్ట్రమువలన చేకొనెను మనమింక ఊర॥
ఆంధ్రప్రతాపాగ్ని అన్నిదిశలకుప్రాకి
ఆంధ్రమాతపుత్రులావేశపడుచుండ ఊర॥
రణరంగమున నాంధ్రు డణువంతజంకడు
స్వారాష్ట్రరథారోహణము జేయనున్నాడు ఊర॥
శాంతిఖడ్గముబూని చేకొనుము స్వారాష్ట్ర
మని మనము రేకెత్తి ఆందోళనము చేయ కూరు
ఆంధ్రత్వమును జంప కాంధ్రుడా! మ్రొక్కెదన్ -
నీ స్వతంత్రముకొఱకు నిలిచి పోరాడాలి ఊర॥

—శిల్లా రాజులు రెడ్డి.

ఆంధ్రరాష్ట్రము

ఇతరరాష్ట్రంబునకుఁ జూడ! నేగినప్పు
డెవ్వఁడేనియు నీరాష్ట్రమేదియంచు
నడుగ నీవేమి యతనికి నుడువఁగలవు
సిగ్గుగాదె చిత్తమున యోచింపుమాంధ్ర!
పరులు వచియించునట్టి యాపల్కులెల్ల
సత్యమైనవియంచు విశ్వాసముంతు
వంతెగాని రవంతయు నరయ వెపుడు
ఇంత వెఱ్ఱివాఁడవయితివేమి యాంధ్ర!
ఇచ్చెదరటంచు నెవ్వరో యెంచుచుంటి
వెంతకాలంబు గడచిన నేమి లేదు
ఇచ్చువారాంధ్రరాష్ట్రంబు నిచ్చుటెపుడు
కాలమంతయుఁ గ్రమముగాఁ గడచునాంధ్ర!
పరులశక్తిపై నాధారపడుట యెపుడు
వీరధర్మంబుగాదు భావింపవయ్య
యణఁగియుండిన నిశక్తినంతచూపి
యాంధ్రరాష్ట్రంబుఁ గైకొనవయ్యనీవు.

—విద్వాన్ కోగంటి దుర్గా మల్లికార్జునరావు.

40 ఔన్సుల నెత్తురు

40 ఔన్సుల రక్తమునుండి కాని ఒక ఔన్సు శుక్లము ఉత్పత్తి కాదని శాస్త్రవేత్తలు చెప్పుచున్నారు. దీనినిబట్టి శుక్లము ఎంత విలువ యైనదో తెలిసికొనవచ్చును. అట్టి శుక్లము మూత్రములోగాని, స్వప్నములోగాని పోవుచున్నచో ఇక పురుషునకు ఇహలోక సుఖమెక్కడ? కాబట్టి సుఖానందములపై దృష్టియున్నచో

శుక్ల నష్టమును

ఎంతమాత్రమును అశ్రద్ధచేయక వెంటనే చికిత్సచేసి శుక్లరక్షణము గావించుకొనవలయును. పలుచబడిన వీర్యమును గట్టిపఱచి అమితముగా వీర్యవృద్ధిని కలిగించు వనమూలికలకు రాజైన రత్నపురుష ప్రధానద్రవ్యముగా చేయబడిన

రత్నపురుషలేహ్యము

క్రమముగా సేవించుటచే తప్పక శుక్లరక్షణము జరుగును. మరియు ఈరత్నపురుష లేహ్యసేవనమువలన

కండపుష్టి	:	కాయపుష్టి
బలము	:	ఆరోగ్యము
శరీరబింకం	:	జీవితసౌఖ్యం

పొందుదురు. రత్నపురుషతో అమోఘవీర్యములగు పెక్కు ఇతర వనమూలికలుచేర్చి తయారుచేయబడిన తియ్యని రసాయనము. శుక్లనష్టమును సూటిగ కుదుర్చు మధురమగు మందు. మేహరోగుల పాలిటి వరప్రసాదము.

నెలకు ఒక పౌను. వెల రూ. 3-0-0. తపాలాఖర్చులు ప్రత్యేకము.

రత్నపురుష డిపో,
2/40 పెద్దినాయునివీధి,
మదరాసు.

కారపు శనగలు

తిరుచెంగోడు ఆశ్రమతాపసిగా ప్రసిద్ధికెక్కిన రాజాజీ ఆదవాని గ్రామోద్యోగులకు ఉపదేశమిస్తూ 'మీకు మేము ఇచ్చే జీతండబ్బులు చాలకపోతే డబ్బుకోసం మీరు చాకలివాడు బట్టల్ని పిండే రీతిగా రైతుల చెవులు పిండండి అని చెప్పాడట.

రాజాజీకి ఈచాకలి సాదృశ్యం చక్కగా తగివుంది. ఏమంటే అతనిబట్టలు అతనే ఉతుక్కునే చాకలి అతను. తనతోబాటు గ్రామోద్యోగుల్నికూడా అతను చాకలివాళ్ళగా చేయాలనుకుంటూ వుండి ఈఉపదేశం చేసివుండాలి.

రాజాజీ చాకలివాడైనందువల్ల అతని బట్టలు ఉతికే ఒకరిద్దరు చాకలివాళ్ళే నష్టపడతారు కాని గ్రామోద్యోగులందరూ చాకలివాళ్లు అయితే రైతులోకమంతా గోలపెడుతుంది.

కాబట్టి రాజాజీమానినా, మానకపోయినా, అతని ఉపదేశంతలసీగిళంలాగున తలదాల్చే గ్రామోద్యోగులైనా చాకలిబుద్ధి మానడం వాంఛనీయం.

... ...

శ్రీమోక్షగుండం విశ్వేశ్వరయ్య ఒకసారి హిందూదేశంలోని సమ్మెల్నిగురించి మాట్లాడుతూ మనదేశంలో పరిశ్రమలకంటె సమ్మెలు ఎక్కువగా వున్నాయి అని అన్నాడు.

మనదేశంలో వున్న పెద్దపరిశ్రమల్లో మంగలి పరిశ్రమ, వీధులుతుడిచే పరిశ్రమ ప్రధానమైనవి ఆ ప్రధానపరిశ్రమలో ఇటీవల పాట్నానగరాన సమ్మె సమకూడింది.

ఆనగరంలో వీధులుతుడిచే శ్రామికులలోనూ, బుర్రలుగొరిగే మంగళ్ళలోనూ ఒక కట్టడివుంది. వీధులు తుడిచేవారి బుర్రలు మంగళ్లు ఉచితంగాగొరిగేటట్లు, మంగళ్ళ వీధులు వీధులుతుడిచేవాళ్లు ఉచితంగా తుడిచేటట్లు కట్టడి.

ఇట్లావుండగా ఎవడో తుంటరి ఇంక మంగళ్లు తుడిచేవారికి క్షవరం చేయరనే వదంతిని వ్యాపింపచేశాడు. దానితో తుడిచేవారికి తుస్సువచ్చి మంగళ్ళ వీధుల్ని తుడవడం మానేశారు. సమ్మె రెండురోజులు సాగింది.

మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడు వచ్చి సబ్ డివిజినల్ ఆఫీసరు సాయంతో ఆసమ్మెను సమాప్తం చేశాడు.

సమ్మె సమాప్తం అయాక తుడిచేవాళ్ళ బుర్రలూ, బుర్రలుగొరిగేవాళ్ళ వీధులు మామూలుగా శుభ్రంకావడానికి ప్రారంభించాయి

... ...

గోపుక చక్రవర్తులలో నీరో అనేవాడు రోము తగలపడుతూవుండగా ఫిడేలు వాయిస్తూ వినోదించాడనే జనప్రవాద ఒకటివుంది. చారిత్రకంగా ఆ విషయం సత్యంకాదు. అయినా ఆజనప్రవాదకు ప్రచారంలేకుండాపోలేదు.

ప్రజలు బాధపడుతూ వుండగా ప్రభుత్వం నిర్లిప్తతతో వుంటే ఈ సాదృశ్యం చెప్పబడడం తరుచైవుంది.

ఇటీవల అమృతసరంలో పాకీవాళ్ళ సమ్మెసాగింది. ఆసందర్భంలో పాకీవాళ్ళ తరఫున రాయబారం ఒకటి మునిసిపల్ సంఘాధ్యక్షుని దర్శించడానికి వచ్చింది. ఆరాయబారవర్గాన్ని లోపలికి రమ్మనడంలో అధ్యక్షుడు కొద్దిపాటి ఆలస్యాన్ని చేశాడు.

ఈ ఆలస్యానికి సహించలేక రాయబారవర్గంలో ఒక ఆసామీ లోపలికి పోరబోరి రోము తగలడుతూవుండగా నీరో ఫిడేలు వాయిస్తున్నాడన్నాడు అంతే. ఆమామూలుమాటమాత్రం ఉచ్చరించబడింది.

గతరాత్రిఅంతా నిద్రలేకుండా సమ్మె ముగింపుకోసం పనిచేసిన అధ్యక్షుడి ఆమాటకు కోపంవచ్చింది. సమరసపరి ముఖస్థానికి వచ్చిన సమ్మెవ్యవహారం మళ్ళీ మొదటికి వచ్చింది.

చారిత్రక సత్యంకాని నీరోవ్యవహారం ఇట్లా అమృతసరులో ఆడాపుడి చే సింది. తేలిక మాటలతో కొం అంటుకుంటాయి అనడానికి ఇది ఒ నిదర్శనం.

... ...

మెళ్లో పూలదండతో గౌరవించబడడం! ఇది ఈరోజుల్లో చాలామందిసముపలబ్ధమయ్యే గౌరవమే అయివుంది

కాని బొంబాయినగరంలో ఈ గౌరవం రూపాంతరాన్ని పొందినట్లు కనిపిస్తూవుంది.

హిందూదేశానికి ఢిల్లీ రాజకీయ రాజధానిఅనీ, కలకత్తా విద్యా విషయ రాజధాని అనీ, మదరాసు సుమాస్త్రాల ఉత్పత్తిచేసే రాజధాని అనీ, బొంబాయి ధనవిషయక రాజధానిఅని చెప్పడం పరిపాటి అయింది.

భారతదేశపు కుబేరపట్టణమైన బొంబాయిలో ఆపేరు దానికి నిలపడానికా బోలు — ఇటీవల ఒక నాయకుడి మెడలో కరెన్సీనోట్లదండ వేశారట.

వస్తువుల్ని విక్రయించే కంపెనీ కేటలాగుల్లో కొన్నివస్తువుల్ని గురించి ..

వస్తువు ఒక అలంకారమైనదే కాదు మంచి ఉపయుక్తమైందికూడాను అని వర్ణిస్తారు.

క్రేప్ నోట్లదండ అట్టి వర్ణిత వస్తువు అయింది.

అంతమాత్రమే కాదు, ఇప్పుడు కాంగ్రెస్ మంత్రివర్గాలు లంచగొండితనాన్ని నిర్మూలించేసే విషయంలో లక్ష్యంవుంచాయి. లంచాలు ఈయతలచిన ఆసాములు ఈయవలసిన ఆసాములను పిలిచి బహిరంగ సభలలో పూవులదండలకు బదులుగా లంచంయొక్క విలువనుబట్టి పెన్నీడీలదండలో, డబ్బులదండలో, అణాలదండలో, బేడలదండలో, పావలాలదండలో, అర్ధరూపాయిల దండలో వేస్తే ప్రభుత్వంవారు ఏమిచేస్తారు?

ఈదండల్ని నిషేధిస్తే పువ్వులదండల్నికూడా నిషేధించాలి. శాసనసభల్లోకి కమిటీల్లోకి, మంత్రివర్గాల్లోకి పువ్వుబోడుల్ని రానిచ్చే కాంగ్రెస్ మంత్రులు పువ్వులదండల్ని నిషేధించక ఒక్క కాసులదండల్ని నిషేధిస్తే అన్యాయంచేసినట్లుగా వుంటుంది.

లంచాలు ఇవ్వడానికి ఇదోమంచిమార్గం దొరికిందన్నమాట.

... ...

కాంగ్రెస్ నిధికి కోటిరూపాయిలు చేర్చడం, కాంగ్రెస్ ప్రాథమిక సంఘాలలో కోటిమంది సభ్యుల్ని చేర్చడం 1921 లో కాంగ్రెస్ ఆదర్శమైవుంది.

ఇపుడు కాంగ్రెస్ ఆదర్శం రూపాయిల విషయంలో ఎట్లావుందో చెప్పలేము కాని సభ్యులవిషయంలో మాత్రం మార్పుచెందింది.

1938-39 లో కాంగ్రెస్ ప్రాథమికసభ్యుల సంఖ్య 44,78,720 మంది అనితేలింది. అర్ధకోటి అయినా కాలేదన్నమాట. కాని ఈవలభైనాలుగు లక్షలలోనే ఇప్పడు చాలామందిని తొలగించివేయాలని కాంగ్రెస్ పెద్దల దీక్ష.

మూడేళ్ళక్రితం కాంగ్రెస్ సభ్యుల సంఖ్యకు ఇప్పటిసంఖ్య తొమ్మిదిరెట్లు.

1921 లో మందిప్రధానం. 1939 లో మాన్యత ప్రధానం. 1921 లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఢీకొంటోవుంది 1939 లో కాంగ్రెస్ ప్రభుత్వమైంది.

ఈ తేడా అంతా అందులోవుంది. ఆనాటి అమృతం ఈనాటి విషమైంది.

... ...

అదేమి ఖర్మమోకాని అన్ని సారస్వతాల్లోనూ, అన్ని దేశపు ప్రజల్లోనూ గాడిద అంటే బుద్ధిమాంద్యపు జంతువు అనే నమ్మకంవున్నట్టు నిదర్శనాలున్నాయి.

అట్టి బుద్ధిమాంద్యపు జంతువు మూర్ఖంగాకూడా సృష్టికి శిఖరప్రతిష్టఅయి బుద్ధిమదగ్రేసరుడైన మానవుడు మోసపోయిన ఘట్టంఒకటి హిందూదేశంలోని హజారిబాగ్ లో సంఘటించింది.

హజారిబాగ్ లోనూ ఆప్రాంతపు గ్రామాలలోనూ ఈమధ్య ఇళ్ళమీద ఊరికే రాళ్లుపడుతూ వుండేవి. అది దొంగల దుష్టచేష్టితంగా అనుమానించి ఆ వూర్ల ప్రజలు రాత్రిళ్లు గస్తీతిరగడం మొదలయిన మెలుకువలు పూనారు.

ఒకనాటి అర్ధరాత్రి గస్తీతిరుగుతూ వుండగానే ఊళ్ళో ఒకమూల మూడు గాడిదలు ఓండ్రపెట్టాయి. దొంగల భయం తోకార్యనిమగ్నులై గస్తీ తిరుగుతూ వున్నవారికి ఆ ఓండ్ర 'దొంగలు దొంగలు' అనేకేకగా వినిపించింది.

కాగా ఆకేక వింటూనె గస్తీతిరిగే వారున్నూ 'దొంగలు, దొంగలు' అని కేకలు బొబ్బలు పెట్టారు. ఊరంతా లేచింది చివరికి దీనికంతా కారణం ఆయా

శ అని తేలింది.

. వలే దొంగలయినప్పుడు దొంగ టవారు గాడిదలు అవడంలో ఆ లేగు.

... .

్రాసు కోస్తా ఛీఫ్ పార్లమెంటరీ ర్శి అయిన శ్రీ అయ్యదేవర కా రావు పంతులు ఈనెల మొదటి పంటూరువెళ్ళి ఉపన్యసించడానికి ్భంచేశరు.

యబోతూవుండగా ప్రేక్షకుల్లో ఆయన్ని ప్రశ్నించాడు 'అయ్యో! దేవర కాశేశ్వరరావు పంతులు ! మీరు హిందీలో ఉపన్య గా, అరవంలో ఉపన్యసిస్తారా?'

—

కాశేశ్వరరావు ఆంధ్రదేశానికి నడి అయిన బెజవాడకు చెందినవాడు. త్తమ ఆంధ్రగ్రంథాల్ని ప్రకటిం ్జ్ఞానచంద్రికా గ్రంథమండల్ని నడి ను. తెలుగులో కొన్ని గ్రంథా సినవాడు. ఉపన్యసింపబోయేది ేముకు జీవకఱ్ఱ అయిన గుం

సందర్భంలో కాశేశ్వరరావు , ఇట్టి ప్రశ్న వేయడానికి ఏమిటి ?

శేశ్వరరావు పంతులు ఈమధ్య తెలుగువాడిననే సంగతి మరిచి హిందీమానసపుత్రుడుగా, అరవ ుగా వ్యవహరిస్తూ వున్నాడు. కా ప్రశ్న కాశేశ్వరరావుని అడగ వసరం ఏర్పడింది.

కు కాశేశ్వరరావు సమాధా ను : తన ఉపన్యాసం తెలుగు ుతానని—

మనం అంతవరకే సంతోషించాలి. ఏభాషలో ఉపన్యసించేది మాగురువుగా ్రి రాజాజీని అడిగివస్తానంటే మనం తెల్లమొగం వేయవలసి వచ్చేది. తెలుగు దేశంలో తెలుగులో ఉపన్యసించినం దుకు కాశేశ్వరరావుకి తెలుగువారు అందరూ గంపెడు నమస్కారాలు సమ ర్పించవలసివుంది.

... ...

మునిసిపల్ తగవుల్లో మాతులు ము డుచుకొని విడాకులుపుచ్చుకున్న రాజన్, రాజాజీలు మంత్రివర్గంలో ప్రవేశించాక మళ్ళీ ఏకమయ్యారు.

ఇపుడు రాజన్ కళ్ళకు రాజాజీ కేవ లం దేవుడు. తిరుచునాపల్లి ఉపన్యాసం లో అతడు ఆసంగతి చెప్పేశాడు.

చెట్టులో, పుట్టలో, కఱ్ఱలో, కంప లో, రాతిలో, రప్పలో దేవుణ్ణి మానే ఈవిడ్డూరపు దేశంలో రాజాజీవంటి వై ష్ణవుడిలో రాజన్ వంటి వైష్ణవభక్తుడు దేవుణ్ణి చూడడంలో ఆశ్చర్యంఏమీ లేదు.

కాంగ్రెస్ ను లోగడ ఎదురు తిరి నందుకు ఇపుడు ప్రాయశ్చిత్తం చేసుకు టున్నానని రాజన్ చెపుతున్నాడు.

రాజన్ మంత్రియొక్క ఆ ప్రాయశ్చి కర్మంలో ఇపుడు రాజాజీ కేవలం దేవ డై వూరుకున్నాడు.

... ...

పిట్టకథలు చెప్పడంలో దిట్ట అని సాదృశ్యాలు చెప్పడంలో చతురుడ రాజాజీకి చాలామంది యోగ్యతాపత్రి లిచ్చివున్నారు. కాని వాటి అన్నిం మించిన యోగ్యతాపత్రం అతనికి ఇ వల మదరాసుకోస్తా గవర్నరువల్ల లభి ంచింది.

అటవీ కళాశాలను మూసివేయ... ఆర్డరువేస్తూ రాజాజీ తన్ను ఉరితీ తలవరితో పోల్చుకుని ఆ వురితీయడ సంబంధమైన వైక్లబ్యంతో తాను బా పడుతున్నానన్నాడు.

అటవీకళాశాల ఆఖరుజట్టు విదా ర్థులసభలో వుపన్యసిస్తూ మదరాసు గ

ర్నరు ఈ వుపమను రాజాజీని ఎంతో మెచ్చుకున్నాడు.

రాజు మెచ్చింది విద్య. మనకు రాజు తరవాత రాజంతవాడు గవర్నరు. అతడు మెచ్చిన రాజాజీవిద్య విద్యఅయింది. కాబట్టి ఉపమా కాళిదాసస్య అని తీసి పారేసి వుపమారాజగోపాలస్య అని లోకోక్తి పుట్టించవలసి వస్తుంది.

... ...

యాంటిహిందీ వుద్యమంలో గత వత్సరం 1001 మంది జయిలుకు వెళ్లారు. ఆసంఖ్యకు గురుతుగా ఆవుద్యమనాయకుడు తిరుచినాపల్లి వెళ్ళినప్పుడు అక్కడి ఆహ్వానసంఘంవారు 1001 రూపాయలు అతనికిచ్చారు, మరిఒక సంఘం వారు 1001 డబ్బులు ఇచ్చారు. వేరొక సంఘంవారు 1001 దమ్మిడీలు ఇచ్చారు. తరువాత మరికొందరు వ్యక్తులుకూడా 1001 దమ్మిడీలు ఇచ్చారు. మద్రాసులోనూ ఆవుద్యమనాయకుడి సన్మానం 1001 సంఖ్యలోనే జరిగింది.

ఇదివరకు మనకులాలలో ఎన్నూరు కాపుకులాలు, అరవైఒక్క గోత్రీకులు, ప్రథమశాఖలు, ఆరువేల నియోగులు, నూటపదకొండ్లు వున్నారు. ఇప్పుడు వెయిన్నొక్క యాంటి హిందీకులాలు కొత్తగా పుట్టారన్నమాట.

... ...

మద్రాసుమెయిలు రాజమండ్రి విలేకరి జూన్ 25-వ తేదీని ఆపత్రికలో ఇట్లా వ్రాస్తున్నాడు.

'గతరాత్రి చిమ్మటలదండు రాజమండ్రి బజారును చుట్టుముట్టింది. ఆబాధపడలేక వర్తకులందరూ తమ కొట్లలోని ఎలక్ట్రిక్ దీపాలు ఆర్పేశారు. అరగంటకాలం అంతా అంధకారమయింది. రాజమండ్రికి ఈ చిమ్మటలదాడి అసాధారణమైంది. 1937 లో సర్ కె. వి. రెడ్డినాయుడు నడుమంత్రపు మంత్రిగా రాజమండ్రివచ్చి ఒకథియేటరులో వుపన్యసింపబోయాడు. కాని అథియేటరును చిమ్మటలను చుట్టుముట్టి మీటింగు జరక్కుండా చేశాయి'

అయితే ఈచిమ్మటల దం... లో అప్పటికి, ఇప్పటికీ ఏమైనా వుందా అంటే రెడ్డినాయుడు మంత్రపు కాలంలో రాజమండ్రి ...ట్లు ఒక థియేటరులోని ... మాన్పించివేయగలిగాయి. ఇప్ప... రాజమండ్రి బజారును అంతా ... యించగలిగాయి. అప్పటికంటె చిమ్మటలు ఎక్కువగా విజృంభి... అన్నమాట.

ఈవిజృంభణం ఇలాగే సాగితే యి... చిమ్మటలు రాజమండ్రిమీద దండె... ఆవూరిలోని వారందరూ మదరాసు... యిలు పత్రికావిలేఖరి సహా లే... వలసి వస్తుందేమో. అల్లా లేచి... సందర్భంలో ఆవిలేఖరి ఆసంగతి పత్రికకు రిపోర్టుచేసి మరీ లేచి... న్యాయం.

... ...

చెవుల్ని శ్రీకారాలతో ... మనకవుల అలవాటు. రైతుల ... రాల్ని అనగా చెవుల్ని పిండ... రాసు ప్రధాని రాజాజీవల్ల అ... అనుమతి పొందిన గ్రామోద్యో... ష్ణాజిల్లావారు) చల్లపల్లిలో ... తమపేళ్ళకు పూర్వం 'శ్రీ'కా... కోవడానికి అనుమతి యీయవల... మదరాసు ప్రభుత్వంవారిని తీర్మానంచేసుకుని వున్నారు.

రైతుల శ్రీకారాన్ని (చెవ... పడానికి అనుమతిపొందిన గ్రా... గులు నామాలకు 'శ్రీ'కారంతగి... డానికి మదరాసు ప్రభుత్వం పెట్టదని అనుకోవలసివుంది.

Printed at the Andhrabhumi Printing Works, Vepery, Madras
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.